
వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 8, మార్చి 2025 | 16 పేజీలు




## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి




జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

16లో..

# ఆమె మాటే... తుపాకీ తూటా...





తల్లిదండ్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో సీతక్క



వరదల సమయంలో.. పేదలకు తోడుగా..

నాడు తుపాకీ గురిపెట్టిన చేతులు...

నేడు సెల్యూట్ కొడుతున్నాయి...

బంధూక్ పట్టిన ఆ చేతులు...

బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధికి బాటలు...

తన "బలగం" బడుగు బలహీన వర్గాల ప్రజలే

అంటున్న మాస్ లీడర్...

2 లో..



సోనియా గాంధీతో ఆత్మీయ అలింగనం





పాదయాత్రలో రాహుల్ గాంధీతో సీతక్క..

మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రి సీతక్కపై వార్త ప్రత్యేక కథనం

ములుగు జిల్లా, ప్రభాత వార్త : ఆకలికేకల నడుమ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే మహోన్నత లక్ష్యంగా నాడు అడవి బాటలో గన్ను పట్టిన పీపుల్స్ లీడర్ సీతక్క నేడు అసెంబ్లీలో అడుగుపెట్టినా ప్రజాల సంక్షేమం కోసం పోరాడుతూ, పాటుపడుతున్నది. విమర్శకుల మాటలకు ఆమె మాటలు తుపాకి తూటాలే ..అనే అభిమానులు ధనసరి అనసూయను సీతక్క అంటూ ఆప్యాయంగా పిలుచుకుంటారు. "చరిత్ర పుటలకెక్కని సీతాయనం" పై అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభాత వార్త అందిస్తున్న స్పెషల్ స్టోరీ... ఎన్నో ఆటుపోట్లని ఎదుర్కొని అడవి బాట వదిలి ప్రజాక్షేత్రంలో సబ్బండ వర్గాలతో మమేకమై తనకంటూ పేద ప్రజల గుండెలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకోవడంలో సీతక్కకు మరెవరు సాటిలేరనేది నిప్పులాంటి నిజం...



# సవాళ్లను అధిగమిస్తేనే సాధికారత

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఆధునిక సమాజంలో మహిళలు సాధికారత సాధించాలంటే సవాళ్లను సమర్థవంతంగా అధిగమించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఈ నెల 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీసులకు, భరోసా, సఖి, సిబ్బందికి ఎస్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ... మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు. దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు.

16లో..

# ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



16లో..

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియ పూర్తి చేయు అంశంపై మున్సిపల్, పంచాయతీ అధికారులకు ఒక శిక్షణా కార్యక్రమం నిర్వహించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత ఇంటి స్థలాలు, లే అవుట్ల క్రమబద్ధీకరణకు జిల్లా వ్యాప్తంగా 8312 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తు దారునికి క్రమబద్ధీకరణ సమాచారం ఇవ్వాలని, సోమవారం మున్సిపాలిటీతో పాటు అన్ని మండలాల్లో దరఖాస్తుదారులతో సమావేశం నిర్వహించి క్రమబద్ధీకరణపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# భక్తులు కోరిన కోరికలు తీర్చే కోటంచ నరసన్న

**కోటివరాల క్షేత్రంగా విరాజిల్లుతున్న లక్ష్మీనరసింహ స్వామి ఆలయం**


**రేపటి నుంచి నరసింహుడి బ్రహ్మోత్సవాలు**

**10న స్వామి వారి కళ్యాణ మహోత్సవం**

*రేగొండ, మార్చి 7 ప్రభాతవార్త :*



భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కోటంచ నరసన్నగా, భక్త జన బాంధవుడు గా పేరుగాంచిన శ్రీ కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి నిత్యం పూజలందుకుంటున్నాడు. రేగొండ మండలం లోని కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామిని సత్య నిష్టతో నమ్మి కొలిచిన భక్తుల కష్టాలు తీర్చడం స్వామి వారి ప్రత్యేకత. ప్రతి ఏటా ఫాల్గుణ శుద్ధ దశమినా బ్రహ్మోత్స వాలు జరుగుతాయి. ఈనెల 9 ఆదివారం నుండి బ్రహ్మోత్స వాలు ప్రారంభమై వారం రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతాయి. వందల ఏండ్ల చరిత్ర కలిగిన కొడవటంచ క్షేత్రం భక్త జనం పాలిట కొంగు బంగారమై విరాజిల్లుతోంది. మానసిక రుగ్మతలను పారద్రోలుతూ కోరి మొక్కిన వారి కష్టాలను తీర్చుతుండడంతో రోజురోజుకు భక్తుల తాకిడి పెరుగుతుంది. నిత్యం పూజలందుకుంటున్న స్వామి వారికి బ్రహ్మోత్స వాలలో భాగంగా ఈ నెల 10న అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్స వం నిర్వహించనున్నారు. మహిమానిత్వం ఆలయ సన్నిధి కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సన్నిధి మహిమాన్వితమైనది. మానసిక వ్యాధులతో బాధ పడే వారు స్వామి వారిని కొలిసినట్లయితే వారి వ్యాధులను మటుమాయం చేస్తూ తన భక్తులుగా మలుచుకుని నిత్యపూజలు అందుకుంటూ లక్ష్మీనరసింహస్వామి ప్రత్యేకత చాటుకుంటున్నాడు. ఏదో ఒక మానసిక వ్యాధితో బాధపడే వ్యాధిగ్రస్తులు ఆలయ ప్రాంగణంలో ఉండి స్వామివారిని కొలుస్తుంటారు. అంతేకాకుండా నిత్యం భక్తులు స్వామివారిని దర్శించుకొని తమ కోరికలు నెరవేరాలని మొక్కులు చెల్లించుకుంటారు. కోరిన కోర్కెలు నెరవేరిన భక్తులు జాతర సమయంలో మేక, గుర్రం ప్రభ బండ్ల వాహనాలను కట్టి ప్రత్యేక మొక్కులు చెల్లిస్తారు. సంతానం లేని భక్తులు సంతానం కోసం తడిబట్టలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంటారు. లక్ష్మీ నరసింహ స్వామి చరిత్ర.. కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి చరిత్ర గురించి ఇక్కడి ప్రజలు ఆసక్తికరంగా చెప్పుకుంటారు. స్వామి వారి మహత్యం మహా గొప్పదని ప్రచారం జరుగుతుంది. వందల ఏళ్లకు పూర్వం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తల వంశ మైన తూర్పు రాణి రంగాచార్యులు ఈ ఆలయాన్ని వెలుగులోకి తెచ్చారు. రంగాచార్యులు ఒకనాడు ఆలయ ప్రాంత మందు ఉన్న చేదబావి లో నీరు తోడుతుండగా ఆ చేదలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రతిమ లభించింది. తర్వాత ఆచార్యులకు కలలో కనిపించిన స్వామి బావి సమీపంలో శిలావిగ్రహం రూపంలో ఉన్నట్లు చెప్పి మాయమైనట్లు చెప్పుకుంటారు. అయితే ఎంత వెతికినా స్వామివారి ప్రతిమ కనిపించలేదు. తర్వాత రంగాచార్యులకు మళ్ళీ కలలో కనిపించిన స్వామి తన విగ్రహం గల ప్రదేశానికి ఆనవాలుగా ఇటుక ఆకారంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్రహం, తాను నిక్షిప్తమై ఉన్నట్లు చెప్పి మళ్ళీ మాయమైనట్లు భక్తులు పేర్కొంటున్నారు. దీంతో రంగాచార్యులు కొడవలి సహాయంతో పుట్ట ను పెకిలించగా అందులో మహిమాన్వితమైన స్వామి వారి విగ్రహం తాకి కొడవలి వంగి పోయిందని కొడవలిని వచ్చిన స్వామి పేర క్షేత్రం కోటంచ గా స్థిరపడిపోయింది. ప్రస్తుతం కొడవటంచ గా పిలవబడుతోంది. స్వామి వారు ఉన్న ప్రదేశం లోనే ఆలయ నిర్మాణం జరిగిందని చెప్పుకుంటారు. నిత్యం పూజలందుకుంటున్న నరసింహుడు నిత్యం పూజలతో కొలవడంతో క్షేత్రం భక్తి పారవశ్యంతో పొంగిపోతుంది. కొన్ని వేల సంవత్సరాల క్రితం వెలసిన కొడవటంచ లో ఒకప్పుడు జాతర సమయంలోనే భక్తులు మొక్కులు చెల్లించుకునేవారు. భక్తులు కోరిన కోరికలు నెరవేరడంతో జాతర సమయంలోనే కాకుండా నిత్యం స్వామివారికి పూజలు చేసేందుకు భక్తులు ఆలయానికి వస్తుంటారు. కొత్త వాహనాలు తీసుకున్న భక్తులు పూజలు చేసేందుకు లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేసుకుంటారు. ప్రతిరోజు ఉదయం ఐదు గంటల నుంచి స్వామి వారి సేవా కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి. ఎక్కడలేని విధంగా త్రికాల ఆరగింపు కేవలం కొడవటంచ ఆలయంలోనే నిర్వహించడం ప్రత్యేకత. ప్రతి నెల స్వామి వారికి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నివేదన సమయంలో ఆలయ సన్నిధిలో సమానత్వానికి సూచికగా భక్తులను కూర్చోబెట్టి స్వామివారి ప్రసాదాన్ని అందిస్తారు. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న ఆలయం ఒకప్పుడు చిన్న ఆలయంగా ఉన్న కొడవటంచ ప్రస్తుతం పెద్ద దేవాలయం గా ఏర్పడింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అనేక నిధులు తెప్పించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. కోరికలు నెరవేరినా భక్తులు లక్షల్లో చందాలు ఇచ్చి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నారు. రూ 12 కోట్లతో ఆలయ ప్రాకారం, గర్భగుడి పునర్నిర్మాణ పనులు చేపట్టనున్నారు. రెండు కోట్లతో షాపింగ్ మాల్స్, విఐపి గెస్ట్ హౌస్ లు, సీసీ రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. జాతరలో ఈసారి రోడ్లు వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారు. పెద్ద రథం తిరిగేందుకు రోడ్లు వెడల్పు చేశారు. రేపటి నుంచి బ్రహ్మోత్స వాలు ప్రారంభం ఈ నెల 9 నుంచి 16 వరకు జరిగే బ్రహ్మోత్స వాలకు ఆలయం ముస్తాబవుతోంది. 10న స్వామి వారి కళ్యాణ మహోత్స వం, 14, 15, 16 తేదీల్లో జాతర వాహనాలు తిరుగుట, బోనాలు, బండ్లు తిరుగుట, స్వామి వారి పెద్ద రథోత్స వం వేడుకలు జరుగుతాయి. నాగ బలి కార్యక్రమాలతో బ్రహ్మోత్స వాలు ముగుస్తాయి. పెరుగుతున్న భక్తుల తాకిడి ఒకప్పుడు బ్రహ్మోత్స వాల సందర్భంగా మాత్రమే భక్తుల తాకిడి ఉండేది కానీ ప్రస్తుతం నిత్యం భక్తులు పూజలతో కొడవటంచ పుణ్యక్షేత్రం కళకళలాడుతోంది. కోరిన కోరికలు తీరిన భక్తులు స్వామివారికి పల్లకిసేవ లు చేయడం, అభిషేకాలు, పండుగ వేళ పూజలు, కార్తీక మాసంలో చేపట్టే సత్యనారాయణ వ్రతాలు, దీపోత్స వం వంటి కార్యక్రమాలతో స్వామివారి క్షేత్రం మహిమానిత్వం తో విరాజిల్లుతుంది. బ్రహ్మోత్స వాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం ఈ నెల 9 నుంచి జరిగే బ్రహ్మోత్స వాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నాం. చలువ పందిళ్ళు, విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశాం. బ్రహ్మోత్స వాలకు హాజరై భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. తాగునీటి వసతి, భక్తులు విడిది కోసం ఆలయ ప్రాంగణం సిద్ధం చేశాం. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో జాతర సమీపంలోని రహదారుల ఇరుప్రక్కల జంగల్ కటింగ్ చేపించం. రహదారులకు మరమ్మత్తులు చెపించం. ఈ నెల 10న స్వామి వారి కళ్యాణ మహోత్స వం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ కళ్యాణోత్స వానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు హాజరై పట్టువస్త్రాలు సమర్పిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ముల్కనురి బిక్షపతి కొడవటంచ ఆలయ చైర్మన్ కోరారు.



## జయముఖి కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు

*చెన్నారావుపేట, మార్చి 7, ప్రభాతవార్త*

మండలంలోని ముగ్ధుంపురం గ్రామంలో గల జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మహిళా దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకొని పలు కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.కీర్తిరెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారత సమానత్వం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ఉందన్నారు. మగవారికి దీటుగా మహిళలు ఆయా రంగాల్లో రానిస్తున్నారన్నారు. ఒకపక్క కుటుంబ పోషణ, మరోపక్క విధి నిర్వాహణలో ఆర్థికంగా బలోపేతం అవుతున్నారన్నారు. అనంతరం విద్యార్థినిలు చేపట్టిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోగా మహిళా ఉద్యోగుకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జానకి, సిబ్బంది తదితరులు ఉన్నారు.




## నూతన దంపతులను ఆశీర్వదించిని మెపా

*దుగ్గొండి, మార్చి 7, ప్రభాతవార్త*



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన భూమ కవిత– అశోక్ కుమారుడు భూమ ప్రశాంత్ శ్రీమయి దంపతులను మోపా ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవిముదిరాజ్ అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మెపా నాయకులు పెండ్యాల కృష్ణ, నీరటి మురళి, పెండ్యాల కమలహాసన్, కులపెద్దమనిషి దండు రవి, మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షులు దండు నర్స య్య, దండు రవి, బోనాల శ్రీనివాస్, మేక రమేష్, మొద్దు వెంకన్న, మేక చిన్న రమేష్, గంగరబోయిన నవీన్, మొద్దు రాజు, రవీందర్, శ్యామ్‌సుందర్, బోనాల సమ్మయ్య, ఎల్లస్వామి, మల్లయ్య, ఉప్పలయ్య, నర్స య్య, సతీష్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సేవలకు అంతరాయం

*నెక్కొండ, మార్చి 7, ప్రభాతవార్త*

నేడు 8 గంటల నుండి 12గంటల వరకు విద్యుత్ సేవలకు అంతరాయం కలగనున్నట్లు డీఈ ఆపరేషన్ పి.తిరుపతి తెలిపారు. 33/11 కేవీ పత్తిపాక, 33/11 కేవీ అలంకానిపేట, 33/11కేవీ రెడ్లవాడ యందు సబ్ స్టేషన్ మెయింటెనన్స్ వర్క్ కలదని కావున విద్యుత్ అంతరాయం కలుగుతుంది కనుక దాని పరిధిలో గల అన్ని గ్రామాల విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని తెలిపారు.

NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

E-AUCTION NOTICE

E-AUCTION are invited through NEML portal for disposal of condemned machinery & equipment and scrap item available at NSC, Lalaguda, Kurnool, Nandyal, Warangal, Guntur and QCL(S), Lalaguda. The Bidder may visit the NSC website www.indiaseeds.com for information and https://market.neml.in for online trading system made available by NCDEX E Market Ltd.

E-auction has been scheduled on **28.03.2025** through https://market.neml.in portal. The detailed terms and conditions can be seen in NIT. Any changes will be placed only on NSC web-site and NCDEX e Market Ltd. Website. For any information contact to NEML on **8977392224.**

F. No. Engg (Scrap-Disposal) /NSC: HYD/24-25 (Gajanand Singh)
DATED: 07.03.2025 REGIONAL MANAGER




## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మహాదేవపూర్, మార్చి 7, ప్రభాతవార్త

మహాదేవపూర్, కాళేశ్వరం సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నేడు సబ్ స్టేషన్ మెంటనేన్స్ చేయడం జరుగుతుందని విద్యుత్ అధికారులు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9గంటల నుండి 10:30 వరకు విద్యుత్ అంతరాయం జరుగుతుందని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరని తెలిపారు.

## ఎన్కపల్లిలో గుప్త నిధుల తవ్వకాలు..?

### ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసిన పోలీసులు...!

### పరారిలో మరో వ్యక్తి...

మహాదేవపూర్, మార్చి 7, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలం ఎనకపల్లి గ్రామ శివారులో కొంతమంది అనుమానితులు కొన్ని పరికరాలతో గుప్త నిధుల కోసం తవ్వుటకే ప్రయత్నిస్తున్నారని మహదేవపూర్ పోలీసులకు గ్రామస్తుల ద్వారా సమాచారం అందగా వెంటనే మహదేవపూర్ పోలీసులు అక్కడికి చేరుకోని అక్కడ ఐదుగురు వ్యక్తులు అయినా ఇంజాపూర్ వెంకటరమణ, జనగాం జిల్లా చిల్పూర్ మండలం శ్రీపతి పల్లికి చెందిన పల్లపు నరసింహ, చౌదర్పల్లి భువనగిరి జిల్లా కు చెందిన షేక్ షరీఫ్ ఉద్దీన్, చందుర్తి మండల్ రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన ఎండీ రియాజ్, వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన పిల్లి అశోక్ కుమార్ అను వ్యక్తులు డిజిటల్ మెటల్ డిటెక్టర్ పరికరాలు, తవ్వుటకు ఉపయోగించే పరికరాలు, 20 నిమ్మకాయలు మరియు పసుపు రంగు నీళ్ల కలవని తెలిపారు. వీళ్లందరూ అక్కడికి ఒక చాకోలెట్ కలర్ ఫోర్డ్ ఫిజో కంపెనీకి చెందిన బి. నెంబర్ టీఎస్ 23సి 4743 కారులో వచ్చినట్టు తెలిపారు. అలాగే వారికి ఎన్కపల్లి గ్రామానికి చెందిన సమ్మయ్య అను వ్యక్తి అక్కడ గుప్త నిధులు గురించి తెలుపగా, వీళ్ల తవ్వకాల్ని ప్రారంభించారు. సమ్మయ్య అను వ్యక్తి పరారీలో ఉన్నాడన్నారు. వెంటనే మాదేవపూర్ పోలీసు వారు అట్టి సామాన్లను, కారును మరియు పైన తెలిపిన అయిదుగురు వ్యక్తులను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మహాదేవపూర్ పోలీసులు తెలిపారు.

## ఉపాధ్యాయ సంఘం మహిళల హక్కులను కాపాడడంలో కీలక భూమిక పోషిస్తుంది..

### ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్

### ఘనంగా మహిళాదినోత్సవ సన్మాన కార్యక్రమం..

భూపాలపల్లి, మార్చి 7, ప్రభాతవార్తా

రాష్ట్రోపాధ్యాయ సంఘం భూపాలపల్లి శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక సంఘమిత్ర డిగ్రీ కాలేజీలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వివిధ మండలాలలోని మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలిమ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ.. ఈ రోజులలో మహిళలు అన్ని రంగాలలో అత్యున్నత స్థానాలలో రాణిస్తున్నారని, ఇంకా రానించాల్సిన అవసరం ఉందని వివిధ రంగాలలో మహిళలు చేస్తున్న కృషి అభినందనీయమని, మన దేశంలో అనాదిగా మహిళలు గౌరవింపబడే స్థానంలోనే ఉన్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మహిళల హక్కులను కాపాడడంలో కీలక భూమిక పోషిస్తుందని తెలియజేశారు . కాటారం మండల అధ్యక్షుడు వేణుగోపాల్ మల్హార్ మండల అధ్యక్షులు సదయ్య, జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ ఆర్ గణేష్, టేకుమట్ల బాధ్యులు హరికృష్ణ, శిరీష, విజయలక్ష్మి,పుష్పలత పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉపాధ్యాయుడు లింగమల్ల శంకర్ పై సస్పెండ్‌ను ఎత్తి వేయాలి

### ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్

కాటారం, మార్చి 7, ప్రభాతవార్త

దళిత,ఉపాధ్యాయురాలు ను కులం పేరుతో అవమానించి, వేధింపులకు గురిచేసిన ముగ్గురు ఉపాధ్యాయులను తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్ట్ చేయాలని..ఉత్తర తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్..డిమాండ్ చేశారు.అకారణంగా సస్పెండ్ గురి అయిన, పెద్దపల్లి జిల్లా నిట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూలు అసిస్టెంట్ గా, విధులు నిర్వహిస్తున్న లింగంపల్లి శంకర్ పై సస్పెండ్ ఎత్తివేసి యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలని ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్, జిల్లా కలెక్టర్ కు, జిల్లా విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కాటారం సమావేశంలో ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ...నిట్టూరు గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో, స్కూల్ అసిస్టెంట్ గా, విధులు నిర్వహిస్తున్న,లింగమల్ల శంకర్, తన భార్య జ్యోతి, అదే గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు జ్యోతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఎస్ రోషన్ కుమార్, ఆర్ వినోద్, కే సమ్మయ్య ల ద్వారా వేధింపులకు అవమానాలకు అవహేళనకు, గురవుతున్న తరుణంలో పెద్దపెల్లి పోలీస్ స్టేషన్లో, ముగ్గురు ఉపాధ్యాయులపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా వారిపై దళిత మహిళ ఉపాధ్యాయురాలని వేధింపులకు గురి చేస్తున్నందుకు, పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదయిందన్నారు. అది మనసులో పెట్టుకొని ఉపాధ్యాయురాలు జ్యోతి భర్త లింగమల్ల శంకర్ కు ఎలాంటి సంబంధం లేకపోయినా కుట్రపూరితంగా వ్యవహరించిన ఉపాధ్యాయులు రోషన్ కుమార్, వినోద్ సమ్మయ్యలు, లింగమల్ల శంకర్ అనే ఉపాధ్యాయుడు, పాఠశాలలో గుడ్ మార్నింగ్ బదులు జై భీమ్ అనిపిస్తున్నాడని సంబంధంలేని విషయాన్ని రాద్ధాంతం చేశారని ఆరోపించారు. లింగమల్ల శంకర్ తన సతీమణి బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే లాంటి సామాజిక ఉద్యమ స్ఫూర్తి ప్రదాతల పుస్తకాలను ఉచితంగా అందజేయడం తప్ప అని ప్రశ్నించారు. వారు ఎలాంటి తప్పు నేరం చేయలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు తమపై నమోదు అయిందని తెలుసుకున్న ముగ్గురు ఉపాధ్యాయులు అరెస్టు అయితామన్న భయంతో కౌంటర్ కేసు నమోదు చేయించాలని కుట్రపూర్త ఆలోచనతో లింగమల్ల శంకర్ కుల మతపరమైన ప్రస్తావన తీసుకొస్తున్నాడని తప్పుడు సమాచారాన్ని జిల్లా కలెక్టర్ కు డీఈఓ కు పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రుల చేత ఇప్పించారన్నారు. దశాబ్ద కాలానికి పైగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న



భార్యాభర్తల పై ఏనాడు చిన్న ఆరోపణలు కూడా రాలేదని, నిట్టూరులో మాత్రం ఉపాధ్యాయులు తాము చేసిన తప్పులను కప్పిపుచ్చుకు నేందుకు విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రుల చేత ధర్నాలు చేయించి కలెక్టర్, డీఈవోకు ఫిర్యాదు చేయిస్తున్నారని ఆరోపించారు. లింగమల్ల శంకర్ పై సస్పెండ్ ను ఎత్తి వేయించి యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలని, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ, మహిళా టీచర్లు, ఉద్యోగులు, అవసరాల కోసం శరీరాన్ని శీలాన్ని అమ్ముకుంటారని, అవమానపరిచి టీచర్ ను కులం పేరుతో దూషించిన ముగ్గురు ఉపాధ్యాయులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినప్పటికీ, ఇప్పటివరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, తక్షణమే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని, పోలీస్ అధికారులను కోరారు. పవిత్రమైన, ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెచ్చే విధంగా వ్యవహరిస్తున్న, ముగ్గురు ఉపాధ్యాయులపై, నేషనల్ ఎస్సీ, ఎస్టీ కమిషన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యుల, దృష్టికి, ఉన్నత విద్యాశాఖ అధికారుల దృష్టికి, తీసుకువెళ్తామన్నారు. ఉపాధ్యాయులపై చర్య తీసుకొని లింగమల్ల శంకర్ ని విధుల్లోకి తీసుకోవాలని, లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని పీక కిరణ్ కోరారు.

## ఆశా వర్కర్‌పై లైంగికదాడిని ఖండించాలి

### -కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జిన్న లచ్చయ్య

మరిపెడ,మార్చి7,ప్రభాతవార్త:



దళిత ఆశావర్కర్‌పై అత్యాచారం జరిగి వారం రోజులు అయినప్పటికీ పోలీసులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని పౌరసమాజం ఈ చర్యలను ఖండించాలని తక్షణమే అత్యాచారానికి పాల్పడ్డ నిందితున్ని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జిన్న లచ్చయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఆశావర్కర్‌లతో కలసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రాయికల్‌లో గత నెల 27న మహాశివరాత్రి రోజు విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో ఒ కామాందుడు దౌర్జన్యం చేసి బెదిరించి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఘటన జరిగి వారం రోజులు అయినప్పటికీ పోలీసులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం అన్నారు. తక్షణమే నిందితునిపై ఎస్సి,ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు పార్వతమ్మ, భార్గవి, కైక, పుష్ప, నసీమా, మాధవి, రహెళ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోటి గోటి తలంబ్రాల వేడుక

### -పాల్గొన్న తహశీల్దారు విజయ

బయ్యారం,మార్చి7,ప్రభాతవార్త:

భద్రాద్రి రామునికి ప్రతియేటా సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి గోటి తలంబ్రాలు చేయుటకు రామభక్తులు సన్నదమై భక్తిశ్రద్ధలతో తలంబ్రాలను తయారుచేస్తారు. దానిలో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలోని శ్రీరామచంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కోటి గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని నిర్వహించగా తహశీల్దారు బి.విజయ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని భక్తులతో కలసి తలంబ్రాలను వలిచారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దారును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణారెడ్డి, కొల్లా వెంకటేశ్వరరావు, సత్తిబాబు, సుదర్శన్ చార్యులు, ఉప్పలయ్య, పూర్ణిమ, శారధ, సరిత, ఉషారాణి, శ్రావణి, అనూష, శైలజ తదితరులు పాల్గొన్నారు.



## నల్లబెల్లం రవాణాదారుడి అరెస్ట్

### -17.50క్వింటాళ్ల నల్లబెల్లం, 50కేజిల పటిక స్వాదీనం

మహబూబాబాద్ బ్యూరో,మార్చి7,ప్రభాతవార్త:

నల్లబెల్లం రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో మండలంలోని కొమ్ముగూడెం శివారులో సుమారు 6.85లక్షల విలువైన 17.50క్వింటాళ్ల నల్లబెల్లం, 50కేజిల పటికను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు లక్ష్మణ్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా తాను భావ్‌సింగ్, సూర్య అనే వ్యక్తులతో కలసి గుర్తుతెలియని వ్యక్తుల నుండి నల్లబెల్లం కొనుగోలు చేసి తన చెలక పక్కన నిల్వచేసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారన్నారు. బావ్‌సింగ్, సూర్యలు పరారీలో ఉండగా లక్ష్మణ్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుల్ బాలరాజు పాల్గొన్నారు.

## పర్యావరణం పట్ల అవగాహన కలిగి ఉండాలి

**హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారిని డి.వాసంతి.**

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) మార్చి 7:*
విద్యార్థి దశ నుండే పర్యావరణం పట్ల అవగాహన కలిగి ఉండి పర్యావరణానికి నష్టం కలగకుండా మానవ కార్యకలాపాలను నియంత్రించుకోవాలని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి తెలిపారు. ఈరోజు హనుమకొండ కే.యు.సి రోడ్డులోని ఏకశిలా హైస్కూల్లో నేషనల్ గ్రీన్ కార్ప్స్ మరియు పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన పర్యావరణహిత సబ్బుల తయారీశాలలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పర్యావరణానికి హాని కలుగని రీతిలో సబ్బులను తక్కువ ఖర్చులో తయారు చేయడం ఎలాగో ఈ కార్యాశాలలో విద్యార్థులకు స్వయంగా తయారు చేసుకునే విధానాన్ని నేర్పడం జరుగుతున్నదని, ఈ కార్యశాలలో పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు తమ పాఠశాలలో ఇటువంటి కార్యాశాలలను నిర్వహించడం ద్వారా అందరు విద్యార్థులకు



మరియు సమీప పాఠశాలల విద్యార్థులకు కూడా అవగాహన కలిగించాలని తద్వారా సబ్బులు, పాత్రలను శుభ్రం చేసే ద్రవరూప సబ్బుల వాడకం వల్ల కలిగే కాలుష్యాన్ని అనర్థాలను తగ్గించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటువంటి కార్యాశాలలను పాఠశాలల్లో నిర్వహించడానికి ఎక్కువ నిధులను వినియోగించు కొనవచ్చునని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్. శ్రీనివాస స్వామి, నేషనల్ గ్రీన్ కోర్ చేపట్టే కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో నీటి వనరుల సంరక్షణ,వ్యర్థాల యాజమాన్యం, శక్తి వనరుల పొదుపు, వ్యర్థం ద్వారా అర్థం వంటి కార్యాశాలలతో పాటు పర్యావరణహిత సబ్బు తయారీ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 50 పాఠశాలల నుండి 8, 9 తరగతుల విద్యార్థులు మరియు ఎకోక్లబ్ ఇన్చార్జి ఉపాధ్యాయులు మొత్తం 150 మంది పాల్గొన్న ఈ కార్యశాలలో ఎన్. జి . సి.ప్రాంతీయ కోఆర్డినేటర్ విద్యాసాగర్ విద్యార్థులకు కార్యశాలకు సంబంధించిన సామాగ్రి తో పాటు టోపీ, టి. షర్టు, డైరీ , పెన్నులను అందజేశారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేయడంతో పాటు వారు తయారుచేసిన పర్యావరణహిత సబ్బులను,హ్యాండ్ వాష్ ను విద్యార్థులు తమ వెంట తీసుకుని వెళ్లారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శైలజా రెడ్డి, ఉపాధ్యాయులు ఏ.సంపతి, బి,సునీత, వీరస్వామి, చంద్రమోహన్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చలి వణికిస్తోంది... ఎండ మాడ్చి వేస్తోంది !

**వాతావరణంలో వచ్చిన మార్పు ప్రభావమా ?**

**రాత్రి చలి గాలులు ... పగలు వడగాలులు**

*(పరకాల ప్రభాత వార్త )*
వివిధ రకాల పనులకు వెళ్లి వచ్చిన వారు రాత్రి సేద తీరడానికి తావివ్వకుండా వణికిస్తోంది. పగలు రోజు రోజుకు పెరుగుతున్న ఎండ ప్రతాపం చూపుతూ మాడ్చి వేస్తోంది. ఇదంతా వాతావరణంలో వచ్చిన ప్రభావమేనా అని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పగలు ఎండ జనం బయటికి రాకుండా కర్ఫ్యూ విధించినట్లుగా ఉంటుందని చెబుతున్నారు. శివరాత్రి నాటికే చలి శివ శివా అంటూ వెళ్ళిపోతుందని, అలాంటిది రాత్రిపూట కొనుక్కో లేకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విభిన్న పరిస్థితి పై జనం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల వెడల్పు కోసం మహా వృక్షాలను నరికి వేయడమేనా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా తీసుకోను అక్రమంగా ఇసుకాసురులు రవాణా చేయడమా ? వేసవికి ముందే భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. యాసంగిలో వేసిన పంటలు ఎండిపోతున్నాయి. అనుమతులు లేకుండా అక్రమంగా వేసిన బోర్లు కూడా అధికం కావడం గమనార్హం. వాతావరణం లో సమతుల్య పరిస్థితి లేకపోవడం కూడా కారణం అంటున్నారు. అందుకే రాత్రి చలి గాలులు, పగలు వడ గాలులు ఇవి విభిన్న విచిత్ర పరిస్థితులను నెలకొల్పుతున్నాయి. రాత్రి పూట వ్యాధిగ్రస్తులు, కీళ్ల నొప్పులతో బాధపడే వారికి కాళ్ళు బిగుసుకు పోతున్నాయని తెల్లవారిన తర్వాత లేని దుస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పగటిపూట ఉదయం 10 నుంచి 11 గంటల వరకే ఉద్యోగులు, విద్యార్థులు, గృహిణిలు ఇండ్లకు చేరుకుంటున్నారు. రోడ్లపై చిరు వ్యాపారం నిర్వహించుకునే వారిని వడగాలులు భయపెడుతున్నాయి. రాత్రిపూట దుప్పట్లు, పగటిపూట బయటికి రావాలంటే గొడుగు తప్పనిసరి అని వైద్యులు సూచిస్తున్నారు. చలి గాలులు, వడ గాలుల నుంచి రక్షణ పొందాలంటే అందుకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. మజ్జిగ, నిమ్మరసం, నీరు త్రాగడం ద్వారా ఎండ ప్రభావం రక్షణ పొందవచ్చని చెబుతున్నారు. ఎండలో బయటికి వెళ్లాల్సిన పరిస్థితి తప్పనిసరి అనుకుంటే తేలికైన కాటన్ దుస్తులు వాడాలని సూచిస్తున్నారు.

## వేతనాలు రావు... విధులు తప్పవు !

**పారిశుద్ధం సమస్యలతో సతమతం అధికారుల దృష్టి వరకే !**

*(పరకాల ప్రభాత వార్త )*
పల్లె సీమలు ఏడాదికి పైగానే హస్తవ్యస్త పాలనతో అవస్థలు పడుతున్నాయి. గత ఏడాది జనవరి లో సర్పంచ్, వార్డు సభ్యుల పదవీకాలం ముగిసింది. దాంతో గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన వచ్చింది. ఆ అధికారులు విధి నిర్వహణలో ప్రత్యేకమే. దాంతో గ్రామ సమస్యల వేతలన్నీ కార్యదర్శులదే. పారిశుధ్య కార్మికులు గ్రామంలో పారిశుద్ధం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం, వీధి దీపాల నిర్వహణ, ఎలాంటి ఆటంకాలు లేకుండా తాగునీరు సరఫరా చేయడం లాంటి పనులు చేయిస్తూ వస్తులుండే దుర్భర పరిస్థితి సంవత్సర కాలంగా నెలకొంది. ఏడాది కాలంగా వేతనాలు అందక అప్పులు చేసి గ్రామంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండాలని సతమతమవుతున్నారు. పల్లె సీమల్లో ప్రత్యేక అధికారులు వచ్చింది లేదని, సమస్యలు పరిష్కరించింది లేదని పల్లె ప్రజలు వాపోతున్నారు. కార్యదర్శులు కష్టాలను భరిస్తూ గ్రామాల్లో విధులు నిర్వహిస్తుండడం గమనార్హం. ఇది వెట్టి చాకిరి కాదా అని అనేకులు ప్రశ్నిస్తున్నారు. పల్లె సీమలే పట్టుకొమ్మలు అని చాటిన దేశం మనది. జై కిసాన్ జై జవాన్ నినాదాలు పలికిన పుట్టినిల్లు మన దేశం. అలాంటి సీమల్లో పనిచేసే వారికి ప్రాధాన్యత నిచ్చి ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు చెబుతున్నారు.

## సకాలంలో పన్నులు చెల్లించండి
## జూనియర్ అసిస్టెంట్ గంజి వెంకటరెడ్డి

*పరకాల మార్చి 7 (ప్రభాత వార్త )*
సకాలంలో పన్నులు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించాలని పరకాల పురపాలక సంఘం జూనియర్ అసిస్టెంట్ గంజి వెంకటరెడ్డి కోరారు. శుక్రవారం పట్టణంలోని 12వ వార్డులో వార్డు



ఆఫీసర్లతో కలిసి ఇంటింటికి తిరుగుతూ పన్నులు వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి పన్ను, ఆస్తి పన్ను, నీటి పన్ను తదితర పన్నులు సకాలంలో పురపాలక సంఘానికి చెల్లించాలని కోరారు.సకాలంలో పన్నులు చెల్లించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు. మొండి బకాయిదారులు పన్నులు ఎగ్గొటే ప్రయత్నం చేస్తే వారిపై మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఖాళీ స్థలం యజమానులు వారి స్థలాలను ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు వనిత, షమీమా, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

*పరకాల మార్చి 7 (ప్రభాత వార్త )*
పరకాల పట్టణం లోని సివిల్ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డు వైనాల గోపి కుమారుడు లక్కీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం దశదిన కర్మను పురస్కరించుకొని పరకాల సివిల్ ఆస్పత్రి సూపర్డెంట్, ఆర్ ఎం ఓ సిబ్బంది మృతుని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి రూ. 20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.లక్కీ ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. గోపి కుటుంబానికి అండగా ఉంటామని వైద్యులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.






## మండల ప్రత్యేక అధికారి గా డాక్టర్ విజయభాస్కర్

*పరకాల మార్చి 7( ప్రభాత వార్త )*
పరకాల మండల ప్రత్యేక అధికారిగా డాక్టర్ విజయభాస్కర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మండల ప్రత్యేక అధికారి గా భాధ్యతలు నిర్వర్తిస్తున్న డాక్టర్ వెంకటనారాయణ జాయింట్ డైరక్టర్ గా పదోన్నతి పై



ఖమ్మం జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో జిల్లా పశు వైద్యాధికారి గా భాధ్యతలు చేపట్టిన డాక్టర్ కె విజయ భాస్కర్ పరకాల మండల ప్రత్యేక అధికారి విధులలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలని సాధ్యమైనంత వరకు వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు, పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## బహిష్కృతులైన వ్యక్తులు ఎంసిపిఐ వ్యవస్థాపకులు కామ్రేడ్ ఓంకార్ బిఎన్ రెడ్డి పేర్లను వాడితే చర్యలు తప్పవు

**ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి**

*మార్చి 7, ప్రభాతవార్త బాలసముద్రం :*
732025 శుక్రవారం ఏంసిపిఐ(యు) హన్మకొండ జిల్లా కమిటీ సమావేశం కూతురు ఇంద్ర రెడ్డి గారి అధ్యక్షతన ఓంకార్ భవన్ అండర్ బ్రిడ్జి వద్ద నిర్వహించడం జరిగింది. అమరజీవి అసెంబ్లీ టైగర్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు తాడిత పిడిత ప్రజల పక్షపాతి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ స్థాపించిన పార్టీ నుండి బహిష్క ృతులైన వ్యక్తులు తమ బ్రతుకు దెరువు కోసం కామ్రేడ్ ఓంకార్ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేర్లను వాడుతూ ఎంసిపిఐ పార్టీ పేరుతో చరిత్రను వక్రీకరించి అప్రతిష్ట పాలు చేయాలని చూస్తే ఊరుకోబోమని చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి హెచ్చరించారు... ఈ సందర్భంగా వల్లెపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ 1984 సంవత్సరంలో అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారు స్థాపించిన ఎంసిపి కాలక్రమంలో ఎంసిపిఐ తదనంతరం ఎంసిపిఐ(యు) గా మార్పుచేంది ఎన్నికల నిబంధనవలి అనుసరించి రిజిస్ట్రేషన్ చేసుకొని అప్పటినుంచి ఇప్పటివరకు వర్గ సామాజిక సమస్యలపై ఉద్యమిస్తూ చట్టసభలో పోటీ చేస్తూ పార్టీ కార్యక్రమాన్ని అమలు చేస్తూ అమర జీవులు కామ్రేడ్ ఓంకార్, భీమిరెడ్డి నరసింహారెడ్డి చూపిన బాటలో అమరవీరుల త్యాగాల పునాదులపై దేశవ్యాప్తంగా పురోగమిస్తున్నదని ఈ క్రమంలో పార్టీ వ్యతిరేక కార్యాకలాపాలకు ఆర్థిక అరాచకత్వానికి పాల్పడినందున మోర్తాల చందర్రావు, సింగతి సాంబయ్య, లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మర్రెడ్డి వెంకటరెడ్డి, పానుగంటి నరసయ్య మరియు మరికొంతమంది వివిధ సందర్భాల్లో పార్టీ నుంచి బహిష్కరించడం జరిగిందని, అలాంటివారు ఈ మధ్యకాలంలో వరంగల్ పట్టణంలో పార్టీ పేరును మరియు వ్యవస్థాపకులు కామ్రేడ్ ఓంకార్ కామ్రేడ్ బి.యన్.రెడ్డి పేర్లను వాడుకుంటూ వారి స్వార్థపూరిత ప్రయోజనాల కోసం చరిత్రను వక్రీకరిస్తున్నారని ఇలాంటి చర్యలు చట్టరీత్య వ్యతిరేకమని ఇలాంటి పద్ధతులను తక్షణమే మానుకొని ఓంకార్, బి ఎన్ రెడ్డిల పేర్లను వారు స్థాపించిన పార్టీని వాడటం ఉపసంహరించుకోవాలని లేకపోతే తగిన పద్ధతులలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, హనుమకొండ జిల్లా ఎన్ రెడ్డి హంసారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నీల రవీందర్, గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, కర్ర రాజిరెడ్డి, చీపురు ఒదయ్య జిల్లా కమిటీ సభ్యులు మొగిలి శ్రీనివాస రావు మంద భద్రయ్య, బలుగురి రాజేశ్వరరావు బలుగురి ప్రభాకర్ రావు, మహేశ్వరం రవిందర్, యండి ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## విద్యార్థులచే రూపొందించబడిన హిందీ స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

*గోవిందరావుపేట ప్రభాతవార్త*



పసర జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు రూపొందించిన హిందీ స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ శుక్రవారం పసరా ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది. హిందీ పాఠ్య పుస్తక రచయిత షేక్ హాజీ నూరానీ మార్గనిర్దేశకత్వంలో రూపొందించబడిన ఈ స్టడీ మెటీరియల్ ను పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సమ్మేశ్వర రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపార అనుభవం కలిగిన హిందీ పాఠ్యపుస్తక రచయిత, స్టేట్ రిసోర్స్ పర్సన్ అయిన హాజీ నూరానీ నేతృత్వంలో విద్యార్థులే స్వయంగా తమకు కావలసిన స్టడీ మెటీరియల్ ను వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని తయారు చేసుకోవడం అభినందనీయం అన్నారు. ఇతరులు రూపొందించిన పుస్తకాలపై కాకుండా తామే స్వయంగా తమ అవగాహనతో స్టడీ మెటీరియల్ రూపొందించుకునే విధానం ఒక కొత్త ఒరవడికి నాంది పలుకుతుందనీ ఇతరులకు ప్రేరణదాయకంగా నిలుస్తుందని ఆయన కొనియాడారు...పాఠ్యపుస్తక రచయిత హాజీ నూరానీ మాట్లాడుతూ విద్యార్థులే స్వయంగా స్టడీ మెటీరియల్ రూపొందించి నట్లయితే వారికి ప్రశ్న పత్రం మీద అవగాహన రావడంతో పాటు సమాధానాలు రాసే విషయంలో సులభతరమై ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షల్లో గణనీయంగా మార్కులు సంపాదించడం తద్వారా మంచి గ్రేడింగ్ సాధించడానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు...విద్యార్థులు స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సమ్మయ్య, నరేందర్, రాజయ్య ,హేమలత, ఝాన్సీ, శారద,రామరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## సైక్లింగ్ క్రీడాకారులకు టీ షర్టు అందజేత

*ములుగు, మార్చి 7, ప్రభాత వార్త :*

హైదరాబాద్ లో ఈ నెల 8వ తేది న జరుగనున్న సైక్లింగ్ రాష్ట్రస్థాయి క్రీడలకు నేడు ములుగు జిల్లా నుంచి వెళ్తున్న 24 మంది సైక్లింగ్ క్రీడాకారులకు రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు, సైక్లింగ్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ రూ 10,000 వేల విలువ చేసే టీ షర్టులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడారు. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ములుగు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ములుగు జిల్లా సైకిల్ క్రీడాకారులకు ఆయన సూచించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించిన ములుగు జిల్లా క్రీడాకారులకు తన వంతుగా సైక్లింగ్ పోటీలకు ఉపయోగించే సైకిల్ ను బహుమతిగా అందించనున్నట్లు ఆయన తెలిపారు. డి వైస్ ఓ తుల రవీందర్, సైక్లింగ్ కోచ్ శ్రీరామ్ నాయక్, రైస్ మిల్లర్ అసోసి యేషన్ జిల్లా కోశాధికారి ఎలగందుల మోహన్, క్రీడాకారులు పాల్గొన్నారు.




## ఎంపీడీఓకు పంచాయతీ సిబ్బంది వినతి పత్రం అందజేత

**గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి**

**రాష్ట్ర బడ్జెట్లో గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల కోసం అధిక నిధులు కేటాయించాలి.**

**తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు గరుగు ఐలయ్య.**

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గోవిందరావుపేట మండల ఇంచార్జ్ అధ్యక్ష కార్యదర్శులు గరుగు ఐలయ్య,ఏనే సంపత్ 18 గ్రామ పంచాయతీల కార్మికులతో కలిసి స్థానిక ఎంపీడీవో జవహార్ రెడ్డి, మండల ఎంపీఓ శరత్ బాబు లకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులను ఉద్దేశించి ఐలయ్య సంపత్ లు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అట్టి హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. గత రెండు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు లేక, కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్లో గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల కోసం అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల శ్రమను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా కార్మికుల వేతనాలు చెల్లిస్తామని, ప్రభుత్వం ప్రకటించిందని కానీ నేటికీ అది అమలు నోచుకోలేదని అన్నారు. కార్మికుల వేతనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు ఎస్ టి ఓ లో నిలిచిపోయిన వేతనాలు బిల్లును రిలీజ్ చేయించాలని కోరారు .ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఒక పూట పనికి ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది నూకల కృష్ణ, ఎండి తాజుద్దీన్, ఏనే శ్రీను, జి రామ్మూర్తి, రాంబాబు, పసుల రాజయ్య, బి రవి, సోమ నరసయ్య, అశోక్, నద్దునూరి మల్లయ్య దొంగరి ఉప్పలయ్య, చంద్రశేఖర్, శంకర్, సాంబయ్య, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి డిగ్రీ కాలేజీలో న్యాయ విజ్ఞాన సదస్సు

*ములుగు, మార్చి 7, ప్రభాత వార్త :*




ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రం లోని మహర్షి డిగ్రీ కళాశాల లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు మాట్లాడుతూ, మార్చి 8వ తేదీ రోజు మహిళల సాధికారత సమానత్వం హక్కుల గురించి ప్రతి ఒక్కరం మన కర్తవ్యాన్ని గుర్తు చేసుకోవాల్సిన రోజు కావడం విశేషమని,మన జీవితంలో సంవత్సరం పొడుగునా పండగలు పర్వదినాలు వస్తుంటాయి కానీ మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఒక ప్రత్యేకత ఉందని,శతాబ్దాలుగా సామాజిక వెనుకబాటుతనం కారణంగా మహిళలు ఈరోజుకు కూడా వివక్షణ ఎదుర్కొంటున్నారని,అలాంటి మహిళలను దుర్భర పరిస్థితుల నుంచి బయటకు తెచ్చేందుకు మహిళల సాధికారిత దిశగా మనందరి కర్తవ్యాన్ని గుర్తుచేసే రోజు ఇదే కావడం విశేషమని, మహిళల కోసం అనేక చట్టాలున్నాయని,మరియు ఉచిత న్యాయం ఎలా పొందాలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్,ఏజిపి బాలుగు చంద్రయ్య,కరస్పాడెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లును సీజ్ చేసిన పౌరసరఫరా అధికారి

*ములుగు జిల్లా ప్రభాత వార్త,*



ములుగు జిల్లాలో ప్రభుత్వానికి బకాయి పడ్డ బియ్యాన్ని ఇవ్వని మిల్లులపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొరడా ఝులిపించారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి అందించాల్సిన బియ్యాన్ని అందజేయకపోతే మిల్లర్లపై ఉక్కు పాదం మోపుతామని గతంలో పౌరసరఫరాల శాఖ అధికారులు హెచ్చరించిన సంఘటన విధితమే.. ఈ క్రమంలో శుక్రవారం ములుగు జిల్లాలో నూతనంగా ఏర్పడిన మల్లంపల్లి మండలం రామచంద్రాపురం గ్రామంలోని ఉమా బిన్ని రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మిల్లు నుండి 2023 24 ఖరీఫ్, రబీ కాలానికి సంబంధించిన సుమారు 604,628 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వవలసి ఉంది. ఈ విషయమై జిల్లా పౌరసరఫరాధికారి బి.రాంపతి, పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్ నితీష్, రామ్ చందర్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్,జిల్లా రైస్ రైస్ మిల్లర్ సంఘం ప్రతినిధులతో సంయుక్తంగా ఉమా బిన్ని రైస్ మిల్లును తనిఖీ చేశారు. ఈ క్రమంలో సుమారు రూ.2,16,98,407/ విలువ గల ధాన్యాన్ని రైస్ మిల్లు వారు పక్కదారి పట్టించినట్టు అధికారులు గుర్తించినారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, వారి సిబ్బంది పంచుల సమక్షంలో రైస్ మిల్లును సీజ్ చేసి మిల్లు యజమాని అయిన భూక్యా ఉమాదేవి పై క్రిమినల్ కేసు నమోదు చేయించారు.

## మొక్కజొన్నరైతులకుమంచిరోజులు,,,!!

**పంటనష్టపోయినరైతులకు పరిహారం చెల్లించాలె,**

**జిల్లావ్యవసాయ అధికారికి కలెక్టర్ దివాకర్ టి,ఎస్ ఆదేశాలు,**

**సర్వే చేపట్టనున్న అధికారులు.**

**పరిహారంచెల్లించె విధంగా కంపెనిలతో చర్చలు.**

*తాడ్వాయి ప్రభాతవార్త(07 మార్చి)*



ఏజెన్సీ మండలాల్లో మొక్కజొన్న సాగుచేసి నష్టపోయిన రైతులకు మంచిరోజులు వచ్చాయి. ఆందోళనబాటపట్టి నకిలిమొక్కజొన్న గింజలు అంటగ ట్టి నట్టేట ముంచారనె ఆరోపించి, రోడ్డెక్కారు. వార్తదినపత్రికలో వరుస కథనాలు వచ్చాయి. మండలంలోకాటాపురం సమీపంలోని నర్సా పురంలో చెల్ల సీతరాములు, మరొక ఇద్దరు మహిళలు 30 ఎకరాలు సాగుచేశారు గింజలు రాని కంకులు పెరిగాయి లబో,దిబోమని ఆందోళన చెందారు ఎకరానికి మూడులక్షలు పెట్టుబడి పెట్టిసాగు చేశామని అన్నారు ఇదిలా ఉండగా కాటాపురం కు చెందిన కోడిసతీష్, ఎం డి సాజీత్ ఖాన్, మణికంఠ, రామెల్ల చిన్నలాలయ్య, మర్రినరేష్ ,దామెరవాయికి చెందిన పూనెంముత్తయ్య, పూనెంకృష్ణ, మరొక ఇద్దరు మొక్కజొన సాగులో నష్టపోయిన రితులు మొక్కజొన్నసాగులో స్కాం, నట్టెటముంచిన నకిలిమొక్కజొన్న ఆనే కథనాలు వార్తదినపత్రిలో వరుసగా వచ్చాయి. మొక్కజొన్నరైతుల కుటుంబాలు ఆత్మహత్యలే శరణ్యమని అంటున్నారు. వర్తకథనాలకు కలెక్టర్ స్పంద న మొక్కజొన్నరైతులు నట్టెటమునిగిన దుస్థితి వార్తలొవచ్చిన వరుసకథనాలకు కలెక్టర్ దివాకర్ టి,ఎస్ స్పిందించారు. జిల్లావ్యవసాయ అధికారికి శుక్రవారం ఆదేశాలు జారిచేశారు. జిల్లా అధికారి అన్నిమండలాలకు చెందిన వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. రెండురోజులలో నివేదిక కావాలని అన్నట్లు తెలిపారు. వ్యవసాయ మండల అధికారులు సర్వేచేసి నివేదికలు పంపాలని ఆదేశించినట్లు, తర్జన భర్జన అవుతున్నారు. వ్యవసాయ అధికారులు రైతులతొ ఈవిషయం అనడం ఈనోట,ఆనోట కాస్తభయటకు పొక్కింది. కలెక్టర్ చర్యలతొ కదిలిన అవినీతిమొక్కజొ!న్! నకిలిమొక్కజ ొన్న రైతుల ఆందొళనతొ కలెక్టర్ చర్యలు చేపట్టారు. నకిలిమొక్కజొ న్నాసాగుచేసి ఎంతమంది నషంటపోయారో సర్వేచేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించడం రైతుల్లొ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నకిలి మొక్కజొన్న వేసినష్టపోయిన రైతులు ఎంతమంది ఎంతపెట్టుబడి, ఎన్ని ఎకరాలు గ్రామాలకు వెల్లిసర్వేచేసి నిజాలు నిగ్గుతేల్చమని కలెక్టర్ విత్తనకంపెనీల నిర్వాకంపై మండిపడ్డారు. మొత్తానికి వ్యవసాయ అధికారులు గ్రామాలకు సర్వేకోసం వెల్లనున్నారు.

# ప్లాస్టిక్ స్థానంలో జూట్ ఉత్పత్తుల వినియోగం పెంచాలి.

**జూట్ ఉత్పత్తులపై అవగాహన అవసరం జనపనార ఉత్పత్తులు ప్రజల దినచర్యల్లో భాగం కావాలి.**

**జూట్ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి.**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్యశారద**

*వరంగల్ కలెక్టరేట్ మార్చ్07 ప్రభాతవార్త:*

పర్యావరణ హితమైన జనపనార ఉత్పత్తులు ప్రజల దినచర్యల్లో భాగం కావాలని, జూట్ ఉత్పత్తులపై అవగాహన అవసరమని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్యశారద అన్నారు. శుక్రవారం వరంగల్ రైల్వేస్టేషన్ సమీపంలో గల ఎం.కె. నాయుడు హోటల్ లోని అపూర్వహాల్ లో భారత ప్రభుత్వ టెక్స్ టైల్ మంత్రిత్వశాఖ సహకారంతో జాతీయ జనపనార బోర్డు ఆధ్వర్యంలో జూట్ మార్క్ ఇండియా పథకం పై స్వయం సహాయక గ్రూపు (ఎస్ హెచ్ జీ) మహిళలకు, జ్యూట్ ఉత్పత్తిదారులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి డిఆర్డిఓ కౌసల్య దేవి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భారత టెక్స్ టైల్ మంత్రిత్వశాఖ టెక్స్టైల్ కమిటి హైదరాబాద్ ఇంచార్జి అధికారి కె.శిరీష అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కలెక్టర్ ముఖ్యంగా పాల్గొని మాట్లాడారు. పర్యావరణ హితమైన జనపనార ఉత్పత్తులు ప్రజల దినచర్యల్లో భాగం కావాలని, అప్పుడే జనపనార ఉత్పత్తులకు డిమాండ్ తో పాటు పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని అన్నారు. జనపనారతో ప్రజలకు నిత్య జీవితంలో ఉపయోగపడే పలు రకాల ఉత్పత్తులను తయారు చేయవచ్చని ఈ దిశగా జూట్ ఉత్పత్తుల తయారిదారులు దృష్టి సారించి ఉత్పత్తులను పెంచాలని అన్నారు. జూట్ ఉత్పత్తులకు జూట్ బోర్డ్ లేబుల్ ఉంటే మార్కెట్లో డిమాండ్తో పాటు మంచి ధర పొందవచ్చని అన్నారు. ఇందుకుగాను జాతీయ జనపనార బోర్డు వారు అందించే అవగాహన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనపనార వినియోగం ఇపుడిపుడే పెరుగుతుందని వీటి ఆవశ్యకత పై ప్రజల్లో మరింతగా అవగాహన రావాల్సి న అవసరం ఉందని ప్రజల అవసరాలతో పాటు ప్రస్తుత మార్కెటింగ్ కు అనుగుణంగా జనపనార ఉత్పత్తులు రావాలని ఈ దిశగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఉండాలని జనపనార ఉత్పత్తుల తయారీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వరంగల్ లో తయారు అవుతున్న జూట్ ఉత్పత్తుల నైపుణ్యం చూస్తుంటే సరైన మార్కెటింగ్ ఉంటే వరంగల్ ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని జూట్ ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ కల్పించేలా జనపనార బోర్డుతో పాటుగా టెక్స్ టైల్ కమిటి సహకారం తీసుకోవాలని, తయారీదారులు తమ జూట్ ఉత్పత్తులకు టెక్స్ టైల్ కమిటీ ద్వారా అమోదం పొందితే, అట్టి ఉత్పత్తులకు బ్రాండింగ్ వస్తుందని తద్వారా సరైన మార్కెటింగ్ జరుగుతుందని జనపనార ఉత్పత్తులను తయారుచేయడం ఎంత ముఖ్యమో వాటికి సరైన మార్కెటింగ్ లభించడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ అన్నారు. పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమించే ప్లాస్టిక్ స్థానంలో జూట్ ఉత్పత్తుల వినియోగం పెరిగేలా జూట్ తయారీదారుల సంఖ్య పెరగాలని కలెక్టర్ అన్నారు. వరంగల్ జిల్లాలో జనపనార ఉత్పత్తులు ప్రభుత్వ కార్యక్రమాల్లో,పథకాల్లో వినియోగించడంతో పాటుగా జూట్ ఉత్పత్తి దారులకు శిక్షణ, మార్కెటింగ్ కు జిల్లా పాలనా యంత్రాగం పూర్తిగా సహకరిస్తుందని కలెక్టర్ అని ఇచ్చారు. జూట్ మార్క్ ఇండియా పథకంపై స్వయం సహాయక మహిళ గ్రూపులు పూర్తిగా అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ చెప్పారు. జనపనార ఉత్పత్తులు, మార్కెటింగ్ తదితర అంశాలతో కూడిన జూట్ మార్క్ ఇండియా పథకంపై భారత ప్రభుత్వ టెక్స్టైల్ మంత్రిత్వశాఖ టెక్స్ టైల్ కమిటి అసిస్టెంట్ డైరెక్టర్ జె.నిశాంత్ మేత్రాస్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం వివిధ జనపనార ఉత్పత్తుల తో ఏర్పాటు చేసిన ప్రదర్శనను కలెక్టర్ అదనపు కలెక్టర్ తిలకించి తయారీ దారులను అభినందించారు. ఈ సందర్భంగా జూట్ తో తయారుచేసి ప్రదర్శించిన పలు రకాల ఉత్పత్తులను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ సంధ్యారాణి, భారత ప్రభుత్వ టెక్స్ టైల్ మంత్రిత్వశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నిశాంత్ జె. మెత్రాస్ అసిస్టెంట్ డైరెక్టర్ దివ్యారావు, టెక్స్ టైల్ కమిటి క్వాలిటి అశ్యూరెన్స్ అధికారి సి. సతీష్ కుమార్, టెక్స్టైల్స్ కమిటీ ఇన్చార్జ్ శిరీష , డిఆర్డిఓ కౌసల్యదేవి, అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవి డిపిఎం భవాని జీ డబ్ల్యూఏం సి మెప్మా అధికారులు ఎస్ హెచ్ జీ బృందాలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ వ్యతిరేకులారా ఖబర్దార్

**తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు**

*భీమదేవరపల్లి మార్చి 7 ప్రభాతవార్త:*

అంబేద్కర్ ను అవమానపరిచే వ్యతిరేకులారా ఖబర్దార్ తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు హెచ్చరించారు. శుక్రవారం రోజున తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో



చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసి ప్రపంచ దేశాలు మెచ్చుకున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను అవమానపరచడం సిగ్గుచేటని అగ్రహారం వ్యక్తం చేశారు. ఇటీవల జగిత్యాల జిల్లా లోఅంబేద్కర్ విగ్రహం ను అవమానపరిచిన దుండగులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే శిక్షించి అంబేద్కర్ విగ్రహాలను రక్షించే బాధ్యత తీసుకొని ఒక చట్టాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో ఖండే సుధాకర్ తోద్దూరి ఎల్లన్న బెజ్జంకి బాబు మెరుగు వెంకన్న ఎర్ర కార్తీక్ వంశీ వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# తల్లిని చంపిన కొడుకు....

*ప్రభాతవార్త ఎల్కతుర్తి*

మండలం లోని వీరనాయకపూర్ గ్రామానికి చెందిన సదిరం రేవతి ని శుక్రవారం రోజున 7 గంటల మధ్యలో ఎవ్వరు లేని సమయంలో తాగిన మత్తులో నడిరోడ్డుపై గొడ్డలితో దాడి చేసి గాయపరచగా అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు వివరాలకు సదిరం రేవతి ఇటీవల తన భర్త జరిగి పోగా ఇద్దరు కుమారులతో ఉంటుండగా పెద్ద కుమారుడు ఇటీవలే ప్రేమ వివాహం చేసుకోగా చిన్న కుమారునీ తో ఉండగా తన తల్లి పై కక్ష పెట్టుకోగా అనుమానంతో తాగిన మత్తులో గొడ్డలితో దాడి చేసి చంపినట్లు గ్రామస్తులు తెలుపగా స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ పోలీసుల ఆధ్వర్యంలో పంచనామా చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ వర్గాలు తెలిపారు...

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన అంబేద్కర్ సంఘ నాయకులు.....

*ప్రభాత వార్త ఏల్కతుర్తి*

మండలంలోని దామెర గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘ నాయకులు సాతురి న్చద్ర మోళి రాజమోళి తల్లి సాతూరి పాపవ్వ ఇటీవల మృతి చెందగా నాయకులు పాపవ్వ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి సానుభూతి వ్యక్తం చేశారు నియోజకవర్గ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ హుస్నాబాద్ నియోజకవర్గ కమిటీ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి,, ఓదార్చి నివాళులర్పించారు,, ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, తొందూరి ఎల్లన్న బహుజన్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాక రమేష్ నియోజకవర్గ అధ్యక్షులు చింతకింద శంకర్ తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..



# కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్సీ పదవులను బీసీలకే కేటాయించాలి

**కాంగ్రెస్ ఇద్దరికి, టిఆర్ఎస్ ఒక్కరికి ఇవ్వాలి**

**బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**

*మార్చి 7, ప్రభాతవార్త బాలసముద్రం :*

త్వరలో ఎమ్మెల్యే కోటాలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చే మూడు ఎమ్మెల్సీ పదవుల్లో రెండు ఎమ్మెల్సీ పదవులను బీసీలకు కేటాయించాలని, బీఆర్ఎస్ పార్టీకి వచ్చే ఒక్క ఎమ్మెల్సీ స్థానాన్ని బీసీలకు కేటాయించి బీసీలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలను అన్ని పార్టీలు కేవలం ఓటు బ్యాంక్ గా వాడుకుంటూ పదవులు మాత్రం అగ్ర వర్ణాల వారికే కేటాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు బీసీలలో చాలా చైతన్యం వచ్చిందని రాష్ట్రంలో బీసీ వాదం బలపడుతుందని 2028 లో రాష్టంలో బీసీ ముఖ్యమంత్రి అయ్యే విదంగా బీసీలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# ప్రస్తుత యుగంలో బహుళ సందర్భాలలో ఆంగ్లభాష మరియు సాహిత్యం పరివర్తనలు

## నేడు ముగిసాయి ప్రొఫెసర్ రాజా రెడ్డి

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మార్చి 7 :*

స్థానిక కాకతీయ ప్రభుత్వ కళాశా ఇంగ్లీష్ విభాగం నిర్వహించిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు మార్చి7 న విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారాన్ని అందించిన ఉన్నత శిక్ష అభియాన్ మరియు కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ 167 పరిశోదనలు సమర్పించిన ప్రత్యేకతను సంతరించుకుంది. కళాశాల ప్రిన్సిపల్ రాజారెడ్డి కోఆర్డినేటర్ గా వ్యవహరించిన కార్యక్రమానికి ఆంగ్ల విభాగానికి చెందిన అసిస్టెంట్



ప్రొ. రామ్ భాస్కర్ రాజు ఇప్పిడి మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీగా వ్యవహరించాడు ఈ కార్య క్రమం వెనుకల కెన్యా దే బాష యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ అవి ఇతని భాషపై మరియు బాష టీవీ నటి ప్రపంచంలో ఏ రకమైన ప్రభావాన్ని చూపుతుంది. కార్యక్రమానికి ఫ్రేండ్ స్పీకర్గా ఇంగ్లీష్ అండ్ పాన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ హైదరాబాద్ నుండి ప్రొఫెసర్ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో సేవలను అందిస్తున్న ప్రొ. రాజేశ్వర్ మిట్టపల్లి భాష యొక్క గ్లోబలైజేషన్ ప్రపంచంలో ఏ రకంగా ఉపయోగపడుతుంది అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( ఏఐ ) విషయంలో ఆంగ్ల భాష యొక్క యాగాన్ని ప్రస్తావించారు. ఇతర భాషల్లో జరుగుతున్ని వంటి పరిశోధనిలో లింగ వ్యవహారం ఆంగ్లబాష యొక్క పన్నిన్ని వారు తమ శ్రీవర్ స్పీడి అందజేశారు ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా మరియు విదేశాల నుండి మొత్తం పై 164 తమ పరిశోదన పత్రాలను సమర్పించి టెక్నికల్ అంతర్జాతీయ సదస్సులో వారి పరిశోధనల ఫలితాలని ఆఫ్లైన్ మరియు ఆన్లైన్ పద్ధతిలో అందఅలాగే ఆంగ్లభాష నిపుణులు మరియు తో రచన జరిగిన తీ ప్రభుత్వ కళాశాల ఇంగ్లీష్ విభాగం ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ భూక్యా శ్రీనివాస్, ఎన్టీ ఆర్చి శ్రీశాంతి మరియు డాక్టర్ రాజేష్ చైర్ పర్సనల్లా, ప్రారంభోత్సవ వేడుకలు ప్రభుత్వ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘ కార్యదర్శి బ రి సోమిరెడ్డి ప్రత్యేక అతిధిగా హాజరయ్యారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి

**యెలుగం ఫౌండేషన్ కార్యదర్శి పూర్ణ క**

*మార్చి 7, ప్రభాతవార్త బాలసముద్రం:*

సోమవారం హనుమకొండలోని బాలసముద్రం శ్రీనగర్ కాలనీ లో యెలుగం ఫౌండేషన్ (ఎల్ అండ్ ఎన్) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫౌండేషన్ కార్యదర్శి పూర్ణ కళ యెలుగం మాట్లాడుతూ మహిళలు ఈ రోజుల్లో అన్ని రంగాల్లో ముందంజ వేస్తున్నారని ప్రశంసించారు, అలాగే 84 సంవత్సరాల సీనియర్ సిటిజన్స్ మహిళ గడంగి మీనా కుమారి మహిళలు ఉద్దేశించి మాట్లాడారు, అందరికీ వారి ఆశీస్సులు తెలిపారు. అనిత అనే ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ ఉన్నత శిఖరాలను చేరుకొని పురుషులకు తామేమి తీసుకోమని చాటి చెప్పాలని అన్నారు ఇంటికి పరిమితం కాదంటూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో వెలిగం ఫౌండేషన్ ఫౌండర్ ఎలుగం నరసయ్య, మరియు బూర రామస్వామి పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సీనియర్ సిటిజన్ వీణకుమారి, అనిత లు మహిళలను సన్మానించారు.



## వరంగల్ లో కాలం చెల్లిన కూల్ డ్రింక్స్‌టాస్క్‌ఫోర్స్ కొరడా

### రూ. 77,935 వేల విలువైన కూల్ డ్రింక్స్ స్వాధీనం

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ కరీమబాదులోని లోని సాయిబాబా కూల్ డ్రింక్స్ డిస్ట్రిబ్యూటర్ లో కాలం చెల్లిన కూల్ డ్రింక్స్ లభ్యం అయ్యాయి. దాదాపు 21



రకాలు..రూ. 77,935 వేల విలువైన కూల్ డ్రింక్స్ ను టాస్క్‌ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే..వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏఏ స్పీ మధుసూదన్ ఆధ్వర్యంలో గురువారం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ తన సిబ్బంది తో సాయిబాబా కూల్ డ్రింక్స్ డిస్ట్రిబ్యూషన్ షాపు లో వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు సంయుక్తంగా దాడి చేసారు. అమ్మకానికి సిద్ధంగా ఉన్న కాలం చెల్లిన కూల్ డ్రింక్స్ ను స్వాధీనం చేసుకున్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్ గా సన్ ప్రీత్ సింగ్

### ప్రస్తుత కమిషనర్ అంబర్ కిషోర్ ఝ రామగుండం సిపిగా బదిలీ

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ గా సన్ ప్రీత్ సింగ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారిచేసింది. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సన్ ప్రీత్ సింగ్ 2011ఐపిఎస్ బ్యాచ్ కు చెందినవారు. 2012 సంవత్సరంలో ములుగు ఏ. ఎస్పీ, వరంగల్ రూరల్ ఓ ఎస్ డి గా పని చేశారు. అనంతరం ఎల్.బి నగర్ డిసిపీ గాను, ఎస్పీగా జగిత్యాల్ లో పనిచేశారు. ప్రస్తుతం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనర్ బదిలీ అయ్యారు.

## ఈస్ట్ జోన్ నూతన డీసీపీ గా అంకిత్ కుమార్

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ డీసీపీగా అంకిత్ కుమార్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంకిత్ కుమార్ గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ట్రైనీ ఐ. పి. ఎస్ గా పని చేశారు.ప్రస్తుతం డీసీపీ గా వున్న రవీందర్ సిఐడి విభాగం ఎస్పీగా బదిలీ అయ్యారు

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ డిసిపి గా జనార్ధన్

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*



వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన క్రైమ్ డీసీపీ గా బి. జనార్ధన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ట్రాన్స్ కో విభాగంలో అదనపు ఎస్పీ గా పని పనిచేస్తున్న జనార్ధన్ ను రాష్ట్ర ప్రభుత్వం ఎస్.పి గా పదోన్నతి కల్పిస్తూ వరంగల్ క్రైమ్ డీసీపీ నియమించడం జరిగింది. జనార్ధన్ గతంలో ఎస్.ఐ, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్, ఏసీపీ గా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పనిచేసాడు.

## ఆపద సమయంలో... సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

### గోల్డ్ చెకింగ్ మిషన్ను ప్రారంభించిన సీఈఓ ఎంవి రావు

*వరంగల్ బ్యూరో , ప్రభాత వార్త*

ఆపద సమయంలో బంగారాన్ని బ్యాంకులో పెట్టుకొని త్వరగా డబ్బులు తీసుకునే కస్టమర్ల కోసం సువర్ణ అవకాశాన్ని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కల్పిస్తుందని బ్యాంక్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ ఏంవి రావు




అన్నారు. శుక్రవారం వరంగల్ కొత్తవాడలోని సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా బ్యాంకులో నూతన గోల్డ్ లోన్ మిషన్ ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బ్యాంకుకు వచ్చే కస్టమర్ల సౌకర్యం కోసం దేశంలో మొదటిసారిగా అది కూడా తెలంగాణలోనీ వరంగల్ లో ప్రప్ర ధమంగా ప్రారంభించడం జరిగిందని, ఈ అవకాశాన్ని బ్యాంకులో గోల్డ్ పెట్టుకునే కస్టమర్ లు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. బ్యాంకు లో గోల్డ్ లోన్ కోసం వచ్చే కస్టమర్లు వెయిటింగ్ చేయకుండా .. అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వరంగల్ బస్టాండ్ ఏరియాలోని ఎం కె నాయుడు హోటల్లో బ్యాంకు కస్టమర్ల సమావేశంలో ప్రత్యేకంగా పాల్గొని.. వివిధ పథకాలను ఈ సందర్భంగా ఆయన పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ లు వివేక్ కుమార్, ధారా సింగ్ నాయక్, రీజినల్ మేనేజర్ వి .కృష్ణమోహన్, బ్రాంచ్ మేనేజర్ గోపీనాయక్, మహిళా సంఘాల ప్రతినిధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీ స్థాయి మర్చిపోకు... ఖబర్దార్ బిజెపి: కాంగ్రెస్

*భీమదేవరపల్లి మార్చి 7 ప్రభాతవార్త:*

స్థాయిని మరిచి మంత్రిపై అణుచిత వ్యాఖ్యలు చేస్తే బిజెపి నాయకులు ఖబర్దార్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య ధ్వజ మెత్తారు. శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ సాధన చేసిన బిసి బిడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్ పై బిజెపి నాయకులు స్థాయిని మరిచి



మాట్లాడడం ఖబర్దార్ హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని ఎమ్మెల్సీ గెలుపు బిజెపి కాదని టిఆర్ఎస్ తో చీకటి ఒప్పందంతోనే ఎమ్మెల్సీ గెలిచారని ఎద్దేవా చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పదంలో నడుస్తుందని నీకు సందేహం ఉంటే బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. భూ సమస్యల పరిష్కారానికి భూభారతి, మహిళా సంఘాలు ఆర్థిక అభివృద్ధికి ప్రజా పాలన కాంగ్రెస్ చేస్తుందని ఊర్వలేకనే బీసీ బిడ్డపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఉష కోయిల ప్రకాష్ కాంగ్రెస్ యూత్ జిల్లా కార్యదర్శి గజ్జల రమేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ మాజీ ఎంపీటీసీ గణవేని కొమరయ్య బొల్లంపల్లి రమేష్ చితుకూరి రామచంద్రం సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎదలాపురం తిరుపతి గొల్లపల్లి రవీందర్ గ్రామ శాఖ అధ్యక్షులు భాష తల అరవింద్ సయ్యద్ బాషా హరీష్ తదితరులు పాల్గొన్నారు




## ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసం చేసిననిందితుడి అరెస్ట్

### లక్షల్లో డబ్బు, బంగారం స్వాదీనం

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ, అలాగే నిట్ లాంటి కళాశాలలో సీటు ఇప్పిస్తున్నాను అంటూ బాధితుల నుండి లక్షల్లో డబ్బుతో పాటు బంగారు అభరణాలను స్వాహా చేసిన మోసగాడిని హన్మకొండ పోలీసులు





శుక్రవారం అరెస్టు చేసారు. నిందితుడి నుండి పోలీసులు సుమారు ఐదు లక్షల పదివేల రూపాయల విలువ గల గ్రాముల బంగారు అభరణాలతో పాటు 2లక్షల 68 వేల రూపాయల నగదుతో పాటు మూడు సెల్‌ఫోన్లను, ఐడిఎఫ్సి డెబిట్ కార్డు ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి శుక్రవారం హనుమకొండ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో వివరాలను వెల్లడిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కడప జిల్లా,వీరపునాయునిపల్లి మండలం, ఇందుకూరు కొత్తపల్లి గ్రామానికి చెందిన నిందితుడు కొమ్మ వివేకానంద రెడ్డి ఆలియాస్ కిషోర్ రెడ్డి (37) కొద్ది కాలం ప్రవైయిట్ టీచర్‌గా పనిచేస్తూ వచ్చిన జీతం డబ్బు తన జల్సాలకు ఖర్చు కావడంతో తన తోటి ఉపాధ్యాయులతో స్నేహంగా మంచివాడిగా నటిస్తూనే వారి వద్ద త్వరలోనే తిరిగి ఇస్తానని డబ్బులు, బంగారు నగలను తీసుకోని వారికి తిరిగి ఇవ్వకుండా సహోద్యోగులను మోసం చేసిన సంఘటనలో నిందితుడుపై అంధ్రప్రదేశ్‌లో మూడు కేసులు నమోదు కావడంతో నిందితుడు రెండు నెలలు జైలు జీవితం గడిపిన అనంతరం నిందితుడు తన మకాంను హన్మకొండకు మార్చుకున్నాడు. ఇక్కడ నిందితుడు కొత్త పేరుతో ఓ ప్రవైయిట్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తూనే మంచివాడిగా గుర్తింపు తెచ్చుకున్నాక కొద్ది రోజుల అనంతరం నిందితుడు అందులో పనిచేసే మరో మహిళా ఉపాధ్యాయురాలి పరిచయం చేసుకొన్నాడు. తనకు వరంగల్ ఎన్.ఐ.టిలో పరిచయస్తులు వున్నారని ల్యాబ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని సదరు మహిళా ఉపాధ్యాయురాలిని నమ్మించి ఆమెవద్ద ఎనిమిది లక్షల రూపాయలతో పాటు ఆమె కొడుకు ఎన్.ఐ.టిలో సీటు ఇప్పిస్తానని 60గ్రాముల బంగారు అభరణాలు తీసుకుని అక్కడి మకాం మార్చాడు. ఇదే రీతిలో నిందితుడు పేరు మార్చుకొని మరో ముగ్గురు బాధితుల నుండి ఇదే తరహాలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసానికి పాల్పడినట్లు పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేసారు. నిందితుడు మోసం దోచుకున్న సోమ్ముతో జల్సాలు చేయడంతో పాటు, ఇంటి గృహోపరకరణాలు, బంగారు అభరణాలు చేయించుకున్నాడు. ఈ రోజు తాను నివాసం వుంటున్న కిరాయి ఇంటినుండి సామాను తరలిస్తుండుగా పోలీసులు నిందితుడి పట్టుకోని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితుడు పాల్పడిన నేరాన్ని అంగీకరించాడు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ పోలీస్ మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బందిని ఏసిపి అభినందించారు. అదే విదంగా ప్రైవేట్ పాఠశాల యాజమానులను ఉద్దేశించి కొత్తగా జాయిన్ అయ్యే టీచర్ల యొక్క పూర్తి వివరాలు మరియు వారు ఎక్కడ పని చేసి వచ్చారో, వారి పై ఏమైనా కేసులు ఉన్నాయో విచారించిన తర్వాతనే స్కూల్ లో జాయిన్ చేసుకోగలరని ఏసీపీ విజ్ఞప్తి చేసారు.

## జాలు గుట్టలో మంటలు

*ప్రభాతవార్త ఎలుకతుర్తి*

మండలం లోని దామెర గ్రామంలో జాలు గుట్టలో మంటలు మండుతున్న క్రమంలో గ్రామస్తులు బాయేందోలకు గురయ్యారు వివరాలకు వెళితే దామెర దేవునూరు ధర్మసాగర్ భీమదేవరపల్లి మండలంలోని ఎర్రబెల్లి గ్రామాలకు ఆనుకుని ఉన్న గట్లు శుక్రవారం రోజున గట్ల నుండిమంటలు పెద్దమొత్తంలో రావడంతో గ్రామస్తులు భయాందోళన కు గురయ్యారు విషయం తెలుసుకున్న. అటవీ శాఖకు గ్రామస్తులు సమాచారం ఇవ్వగా సహజంగా ఎండాకాలంలో ఇలాంటి జరగడం కామన్ అని అన్నట్లు వారన్నారు



## మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు...

జనగామ టౌన్, మార్చ్ 7 ప్రభాతవార్త:

మార్చ్ 8 వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సమీకృత జిల్లా అధికారుల కాంప్లెక్స్ భవన



సముదాయంలో జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో మహిళ ఉద్యోగులకు మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, లెమనెండ్ స్పూన్, రన్నింగ్ వంటి వివిధ ఆటల పోటీలు ఏర్పాటు చేసినట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఫ్లోరెన్స్ తెలిపారు. ఈ సందర్భంగా ఆటల పోటీలే గాక వృత్తి రీత్యా వివిధ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళ ఉద్యోగులకు ఈనెల 10వ తేదీ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ గారిచే బహుమతులు అందిస్తామని తెలిపారు.

## పాఠశాలలు వసతి గృహాల్లో అధికారుల పర్యవేక్షణ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:

జిల్లాలో మెనూ ప్రకారం ప్రతిరోజూ రెసిడెన్షియల్ పాఠశాలలు/వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించే విధంగా మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, క్లస్టర్, నోడల్ అధికారులు ప్రతి శుక్రవారం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, క్లస్టర్, నోడల్ అధికారులు రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించి, తనిఖీ చేయాలని సూచించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశానుసారం.. జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, క్లస్టర్, నోడల్ అధికారులు బచ్చన్నపేట మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను, తరిగొప్పుల మండలంలోని ఎస్టీ వసతి గృహాన్ని, కేజీబీవీ పాఠశాలలను.. ఇలా జిల్లాలో గల అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు/వసతి గృహాలను సంబంధిత అధికారులు సందర్శించి, తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో పాఠశాలల్లోని వంట గదిని పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట పాత్రలను వేడి నీటిలో శుభ్రపరచాలన్నారు. అలాగే వంట సరకులను నిల్వ చేసే గదిని తనిఖీ చేసి, పప్పులను, వంట నూనె, బియ్యాన్ని, కూరగాయలు, ఆకుకూరలు, తదితరాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఎక్కువ కాలం వరకు నిల్వ చేసిన పప్పులను, గుడ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదని, గడువు తీరిపోయిన పాలను, తదితర వాటిని సరిచూసుకుని తిరిగి పంపించాలని సిబ్బందికి సూచించారు. అలాగే పాఠశాలల్లోని మరుగుదొడ్లు, మూత్రశాలలు, ప్రయోగశాలలు, తరగతి గదులను తనిఖీ చేసి, నిత్యం పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ క్రమంలో విద్యార్థుల హాజరు రిజిస్టర్, సరకుల నిల్వ రిజిస్టర్, వార్డెన్స్ హాజరు రిజిస్టర్, తదితరాలను తనిఖీ చేసి, ఈ రిజిస్టర్లలో వివరాలను సరైన విధంగా నమోదు చేయాలని, వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదే విధంగా విద్యార్థులతో మమేకమై మాట్లాడి, వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి, చక్కగా చదువుకొని ఉన్నత విలువలతో తమ లక్ష్యాలను సాధించాలని తెలిపారు.





## స్వయం పాలన దినోత్సవం..

నర్మెట, మార్చి 7 ప్రభాతవార్త:

మండలంలోని మల్కపేట మండల ప్రజాపరిషత్ పాఠశాల విద్యార్థులు శుక్రవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ



సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు తమ తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పి తమలోని నైపుణ్యాన్ని వెలిబుచ్చారు హెచ్ఎం గా శ్రావణి ఉపాధ్యాయులుగా ఉదయ్ పావని చరణ్ అక్షిత పిఈటిగా మని చరణ్ అటెండర్ గా మల్లేష్ వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం గంగరాజు కేశవరావు ఉపాధ్యాయులు ఆంజనేయులు మధుసూదన్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సులోచన తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయం...

నర్మెట, మార్చి 7 ప్రభాతవార్త :

తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని, రానున్నది బిజెపి ప్రభుత్వమేనని పార్టీ జిల్లా కార్యదర్శి ధరావత్ రాజు నాయక్ అన్నారు. మూడింటిలో రెండు ఎమ్మెల్సీ స్థానాలను బిజెపి అభ్యర్థులు మల్కా



కొమురయ్య చిన్నమయ అంజిరెడ్డి విజయం సాధించడంతో బీజేవైఎం మండల శాఖ అధ్యక్షుడు బొల్లం అవినాష్ ఆధ్వర్యంలో నర్మెట శివరాస్తాలో శుక్రవారం బాణాసంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అనిల్ కుమార్ మండల ఉపాధ్యక్షుడు రాజు మండల జిల్లా నాయకులు రాజమైన శ్రీనివాస్ చెవుల రాజు జంగిడి నాగేశ్వర్ బైక్ అని రంజిత్ మోహన్ భాషా పాతూరు నారాయణరెడ్డి శివసురేష్, హరిబాబు సుధాకర్ వెంకటేష్ రాజు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

నర్మెట, మార్చి 7 ప్రభాతవార్త :

ఇంటర్ ప్రథమ సంవత్సర ఆంగ్ల పరీక్ష శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో నూట యాభై మూడు మంది గాను ఇద్దరు గైర్హాజరు కాగా 151 మంది పరీక్షలు రాశారు. దీనితోపాటుగా స్థానిక సీఐ ముసుగు అబ్బయ్య ఎస్సై నైనాల నగేష్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. హెచ్సీ ఇదాయత్ అలీ బండి కావ్య బందోబస్తు చేశారు.



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## మహిళలు మరింత ముందడుగు వేయాలి..

### డిపిఓ నాగపురి స్వరూప..

నర్మెట మార్చి 7 ప్రభాతవార్త:

మహిళలు మరింత ముందడుగు వేసి అన్ని రంగాల్లో రాణించాలని డిపిఓ నాగపురి స్వరూప అన్నారు.. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలం కేంద్రంలోని ఎమ్మార్సీ భవన ప్రాంగణంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎం ఈ ఓ ఇలయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడారు. మహిళలు పూర్తిస్థాయిలో సాధికారత సాధించిన నాడే



సమన్యాయం జరుగుతుందని తల్లిదండ్రులు తమ ఆడపిల్లలను చదువుతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలని అన్నారు. సమాజంలో మహిళలపై ఇంకా పూర్తిస్థాయిలో వివక్షత పోలేదని ఏదో ఒకచోట అత్యాచారాలు, హత్యలు భ్రూణ హత్యలు చోటు చేసుకుంటున్నాయని ఇది చాలా విచారకరమని అన్నారు ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత దేశంలో మహిళలు ఇంకా వెనకడుగు వేసే ఉన్నారని ఆమె ఈ సందర్భంగా విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరవింద్ చౌదరి ఎంఈఓ లు జానకి కళావతి కాంప్లెక్స్ హెచ్ఎం కోమల డాక్టర్ ప్రీతి దయాల్ ఆయా ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు అంగన్వాడీలు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## వసతుల కల్పన పర్యవేక్షించిన అదనపు కలెక్టర్

పాలకుర్తి, మార్చి 7 ప్రభాతవార్త:

పాలకుర్తి లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలును శుక్రవారం అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి వసతులు కల్పనను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నీటి వృధా అరి కట్టాలన్నారు. పాఠశాల ఆవరణ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని నిర్వహణ అధికారులను ఆదేశించారు. వంటగదిని సందర్శించి పరిశీలించారు. పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. పాఠశాల మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చేసి సత్వరమే నివేదిక అందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టరు వెంట ఆర్డిఓ వెంకన్న తె ఎ ా సీ ల ా ం శ్రీనివాస రావు, ఎంపీడీవో రాములు కళాశాల ప్రిన్సిపాల్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు .



## ఇన్స్పైర్ అవార్డుకి ఎంపికైన ఎల్లందుల వెంకటేష్

జనగామ, మార్చ్ 7 ప్రభాతవార్త:

రఘునాథ పల్లి మండలం అశ్వారావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీ.హెచ్.ఎస్) విద్యార్థి ఎల్లందుల వెంకటేష్, 202425 విద్యా సంవత్సరానికి ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభన్ కుమార్ విద్యార్థుల వెంకటేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా అతనికి ప్రోత్సాహం అందించిన ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందిని పాఠశాల విధ్యాకమిటి అభినందించింది. ఇన్స్పైర్ అవార్డు అనేది శాస్త్రీయ ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం అందిస్తున్న ప్రతిష్టాత్మక పురస్కారం. ఈ అవార్డుకు ఎంపిక కావడం వెంకటేష్ యొక్క శాస్త్రీయ ఆలోచనలకు, కృషికి నిదర్శనం. వెంకటేష్ సాధించిన ఈ విజయం పాఠశాల విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. భవిష్యత్తులో కూడా వెంకటేష్ మరిన్ని విజయాలు సాధించాలని పాఠశాల విద్యాకమిటీ ఆకాంక్షిస్తుందని తెలిపారు.. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వెంకటేష్ సాధించిన విజయం మా పాఠశాలకు గర్వకారణం అని అతని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం మా బాధ్యత. భవిష్యత్తులో కూడా మా పాఠశాల విద్యార్థులు ఇలాంటి విజయాలు సాధించాలని కోరుకుంటున్నామన్నారు.

# మనుబోతులగడ్డ పిఎస్‌లో ఘనంగా స్వయం పరిపాలన

ఖానాపురం, మార్చి 7, ప్రభాతవార్త

మండలంలోని మనుబోతుల గడ్డ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు కే అశోక్ తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులు వాంకుడోతు వాగ్య, భూక్య వీరన్న, వల్లాల అశోక్, బిల్ల వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ



పాఠశాల కమిటి చైర్మన్ భూక్య దర్మి, అంగన్వాడీ టీచర్ తేజావత్ కవిత పాల్గొన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ పాఠశాల శోభాయమానంగా మారింది. పాఠశాల హెచ్ఎంగా షేక్ పుఫినాబేగం, వ్యవహరించారు. ఎస్‌కే. అతియాకౌసర్, జె.శ్రావ్యతేజ, వనితప్రియ, సుప్రియ, చైత్ర, నఫిసబేగం, మహేష్, బిట్టు శ్రీరామ్, నాగేష్, భవిష్యలు ఉపాధ్యా యులుగా వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా మారి బోధించడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాలలో అనంతరము జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను అలరించాయి. ఈ కార్యక్రమానికి నిర్వహించడం పట్ల చిన్నారులను గ్రామస్థులు, విద్యాభిమానులు అభినందించారు.




## శివలింగంపై సూర్యకిరణాలు

ఖానాపురం, మార్చి 7, ప్రభాతవార్త



మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో నూతనంగ నిర్మించిన శివరామక్షేత్రం ఆలయంలో గురువారం గర్భగుడిలో ఉన్న శివలింగంపై నేరుగా సూర్యకిరణాలు పడుతున్నాయి. సూర్యకిరణాలు పడటంతో మండలంలోని శివభక్తులందరు శివున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి సంవత్సరం పాల్గున మాసంలో సూర్యకిరణాలు శివలింగంపై పడటంతో శివలింగం ఎంతో కాంతివంతంగా కనిపిస్తుందని ఆలయ నిర్మాణ కమిటి చైర్మన్ నడిపెల్లి రాజేశ్వర్‌రావు తెలిపారు.

## వదూవరులను ఆశీర్వదించిన నాయకులు

నెక్కొండ, మార్చి 7, ప్రభాతవార్త



మండలంలోని బొల్లికొండ గ్రామానికి చెందిన వీరు-మంగమ్మ దంపతుల కూతురు మౌనిక సంతోష్‌ల వివాహ వేడుకకి పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డిలు హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో నర్సంపేట కోర్టు ఏసిపి అడ్వకేట్ బండి శివకుమార్; నెక్కొండ మార్కెట్ కమిటి డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాపిరెడ్డి, బొల్లికొండ గ్రామ మాజీ సర్పంచ్‌లు శ్రీధర్, వెంకన్న, భీష్మచారి, శ్రీనివాస్, జగన్, నెహ్రు, హీరామస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బకాయి పడిన వేతనాలను చెల్లించాలి

చెన్నారావుపేట, మార్చి 7, ప్రభాతవార్త



పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్నటువంటి వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్ అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు సుమారు 7 నెలలుగా వేతనాలు అందడం లేదన్నారు. దీంతో వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో ఉన్నాయన్నారు. నిత్యం వారితో పనులు చేపిస్తున్నారు తప్పా వేతనాలు మాత్రం ఇవ్వడం లేదన్నారు. ఆదివారం పండుగ రోజు సైతం వారు విధుల్లో ఉంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారికి వేతనాలు చెల్లించాలని అన్నారు. సిఐటియు మండల నాయకులు జన్ను రమేష్, కంచె దూడయ్య, తుమ్మలపల్లి ఎల్లమ్మ, ఎస్‌కె. అంకూస్, సురేష్, సాంబయ్య, రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జనరిక్ మందులు కూడా నాణ్యమైనవే

-వైద్యాధికారి డా.సరోజ

చెన్నారావుపేట, మార్చి 7, ప్రభాతవార్త



బ్రాండెడ్ ముందులకు జనరిక్ ముందులకు నాణ్యతలో ఎలాంటి తేడా ఉండదని వైద్యాధికారి డా.సరోజన అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఔషద దివాస్ (ప్రధానమంత్రి భారతీయ జన ఔషదీ పరియోజన దినోత్సవం) సందర్భంగా జనరిక్ మందుల వాడకంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనరిక్ మందులు మల్టీ నేషనల్ కంపెనీల మందులలో ఉండే ఫార్ములా రెండింటిలో సమానంగా ఉంటుందని తెలిపారు. ప్రజలు తక్కువ ధరలో లభించే జనరిక్ మందులు వాడటం వలన ప్రజల పైన ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. డిపిఎంవో జయరాం, సిహెచ్‌వో భద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత, సూపర్‌వైజర్లు రామెల్, కీర్యా, సువార్త, స్టాఫ్ నర్సులు ఎస్తేర్, హేమలత, ఫార్మసిస్టు లీలారాణి, వైద్య సిబ్బంది, సురేందర్, లింగమూర్తి, ఆశా కార్యవకర్తలు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

నెక్కొండ, మార్చి 7, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పిఆర్‌టియు నెక్కొండ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో మండలంలోని మహిళా ఉపాధ్యాయులందరికి సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా అసోసియేట్ మహిళా అధ్యక్షురాలు డి.సుకన్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారి వి.రత్నమాల, విశిష్ట అతిథులుగా దీక్షకుంట్ల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు హేమమాలిని, అలంకానిపేట ఎఫ్ఎసి ప్రధానోపాధ్యాయురాలు రేణుక, టిఎస్ఆర్ఎస్ నెక్కొండ ప్రిన్సిపాల్ శ్రీదేవి, నెక్కొండ పిఆర్టియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రతాప్‌సింగ్ కర్ర యాకుబ్‌రెడ్డి రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు కవిత మండల మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు శ్రీదేవి, మండల మహిళా కార్యదర్శి అనిత, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాపోలు యాకయ్య, రవీంద్రనాథ్ మండల అసోసియేట్ అధ్యక్షులు ఎం.ఐలయ్య, మండల కార్యదర్శి రామకృష్ణ, పీఆర్టీయు సీనియర్ నాయకులు యుగేందర్, వివిధ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు, పాల్గొని వీరందరిని సన్మానించి చిరు కానుకను అందించారు.



## దంపతులకు మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం

చెన్నారావుపేట, మార్చి 7, ప్రభాతవార్త



శంకరంతండా గ్రామంలో నూతన దంపతులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు అజ్మీర తారి- బుల్లు కుమారిని వివాహ వేడుకలు శుక్రవారం జరిగాయి. ఇందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య బాను, యువజన నాయకుడు భూక్య శ్రీనివాస్‌నాయక్, భూక్య భద్రు, కిషన్‌నాయక్, బానోతు దేవా, జరుపుల లింగన్న, కొర్ర బాలు, విజేందర్, రమేష్, నవిన్, రాందన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, మార్చి 7, ప్రభాతవార్త



మండలం లోని చెన్నారావుపేట గ్రామ శివారు ఈర్యతండాలో మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. తండాకు చెందిన దరంసోతు శ్రీను శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్‌యాదవ్, మాజీ ఎంపిటిసి ఈర్యనాయక్, రవినాయక్, లాలునాయక్, నారాయణరెడ్డి, నాని, తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి, మార్చి 7, ప్రభాతవార్త



మండలంలోని బందంపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ కుమారుడు పరుద్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని శుక్రవారం హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన శివసాయి అంబులెన్స్ ట్రావెల్స్ చైర్మన్ ఓరుగల్లు ప్రైవేటు అంబులెన్స్ వెల్ఫేర్ సొసైటి యూనియన్ సూపర్‌వైజర్ కలకోట్ల రాజేష్, కలకోట్ల సుమన్, పుట్టిన రోజు సందర్భంగా పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబానికి రూ.2వేల ఆర్థిక సహాయం అందించారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

నెక్కొండ, మార్చి 7, ప్రభాతవార్త

మండలంలోని మహబూబ్‌నాయక్‌తండాలో పోలీస్, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా శుక్రవారం దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి తెలిపారు. ఈ దాడులలో 12 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకొని 800 లీటర్ల చెక్కర పానకం ధ్వంసం చేసి బానోతు బోధ రాములు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది ఎస్ఐ మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరయంగా జరగాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో మున్సిపల్, గ్రామ పంచాయతిల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ, సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించుట, వేసవిలో మొక్కల సంరక్షణ చర్యలు తదితర అంశాలపై మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష సమావేశం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి తడి, పొడి వ్యర్థాలు సేకరణ జరగాలని ఆదేశించారు. వ్యర్థాలు ఆరుబయట వేస్తే జరిమానాలు విధించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చికెన్, చేపలు, మాసం విక్రయించే వ్యాపారులకు అలాగే నిత్యావసర సరుకులు విక్రయించే వ్యాపారులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలు చేయొద్దని నోటీస్ జారీ చేయాలని సూచించారు. నాన్ వెజ్ వ్యర్థాలు రహదారుల వెంబడి వేస్తున్నారని, నోటీసులు జారీ చేసి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చట్టం ప్రకారం జరిమానా విధించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా పరిశుభ్రతా నిబంధనలను పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సేకరించిన వ్యర్థాలతో డంపింగ్ యార్డుల్లో వర్మీ కంపోస్టు తయారీ చేయాలని, అట్టి వర్మీ ఎరువులు మొక్కలకు. వినియోగించాలని తెలిపారు. వ్యర్థాలను ఆదాయ వనరుగా మార్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వేసవి నేపథ్యంలో మొక్కలు ఎండిపోకుండా సంరక్షణ చర్యలు తీసుకోవాలని, వాటికి సమయానికి నీరు అందేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ట్యాంకర్ల లో నీరు వేడిగా ఉంతుందని, అలాంటి నీళ్ల మొక్కలకు పోయడం వల్ల చనిపోతాయని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంజూరునగర్ నుండి సింగరేణి నివాస గృహాలకు వెళ్లే దారిలో వ్యర్థాలు వేస్తున్నారని, నియంత్రణ చర్యలు చేపట్టాలని, వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫంక్షన్ హాళ్ళు, మద్యం దుకాణాల వద్ద వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యర్థాలు కాల్చితే కఠిన చర్యలు తీసుకోవడంతో జరిమానా విధించాలని, నోటీసులు జారీ చేయాలని స్పష్టం చేశారు. వ్యాపారులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలు చేయొద్దని నోటీస్ జారీ చేయాలని సూచించారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టి జరిమానా విధించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపీఓలు, పంచాయతి కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే గండ్రకు ఆహ్వానం పత్రిక

రేగొండ, మార్చి 7 ప్రభాతవార్త :



ఈనెల తొమ్మిది నుంచి 16 వరకు జరగనున్న లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరుకావాలని ఆలయ కమిటీ ఆహ్వానించారు. శుక్రవారం కోడవటంచ ఆలయ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, కార్య నిర్వహణ అధికారి మహేష్ లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీ స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదములు, బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జనరిక్ మందులు వాడటం వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం ఉండదు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జన ఔషధ దినోత్స వ సందర్భంగా ఐడిఓసి కార్యాలయం జయశంకర్ భూపాలపల్లి నందు అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ.. జనరిక్ మందులు వాడడం వలన ప్రజలకు ఎలాంటి నష్టం ఉండదని, ఈ మందులు 50నుండి 60 తక్కువ ధరలో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు జనరిక్ షాపులలో మందులు కొనుక్కొని ఉపయోగించుకోవచ్చని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమాదేవి, జిల్లా నందు గల ఫార్మసిస్టులు, మెడికల్ స్టాఫ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## 65 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

### ముగ్గురిపై కేసు నమోదు రెండు వాహనాలు సీజ్

రేగొండ, మార్చి 7 ప్రభాతవార్త :



అక్రమంగా తరలిస్తున్న 65 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై ఎస్.కె షాఖాన్ తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున మండలంలోని పెద్దపల్లి శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు రెండు వాహనాలలో అనుమాదస్పదంగా కనిపించినట్లు తెలిపారు. వాహనాలను ఆపి వారిని విచారించగా ఒక వాహనంలో 50 క్వింటాళ్లు, మరో వాహనంలో 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. కొప్పుల గ్రామానికి చెందిన పుట్ట జలంధర్, చిన్నకోడేపాక గ్రామానికి చెందిన కక్కెర్ల సదానందం, జూకల్లు గ్రామానికి చెందిన ములుగురి గణేష్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## రూ 30 వేల విలువ రేషన్ బియ్యం పట్టివేత

చిట్యాల, మార్చి 7 ప్రభాతవార్త :

మండలంలోని జూకల్ గ్రామంలో కన్నం కుమారస్వామి ఇంట్లో అక్రమంగా నిలువ చేసిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఏఎస్ఐ సమ్మిఒడ్డి తెలిపారు. లోకల్ గ్రామంలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి నిలువ చేశారనే సమాచారంతో దాడులు జరిగినట్లు పోలీ సులు తెలిపారు. గ్రామానికి చెందిన అన్నం కుమారస్వామి ఇంటిలో తనిఖీ లు చేపట్టగా 75 బస్తాలలో విలువచేసిన అక్రమ రేషన్ బియ్యాన్ని పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ రామిరెడ్డి తెలిపారు. బియ్యం విలువ రూ 30 వేలు ఉంటుందని సెకండ్ ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కీర్తి రెడ్డి

చిట్యాల, మార్చి 7 ప్రభాతవార్త :

మండల కేంద్రానికి చెందిన బుర్ర కనకయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరమార్శించి ఓదార్చారు. మృతుడు కనకయ్య బిజెపి సీనియర్ నాయకుడు కావడంతో పార్థివ దేహంపై పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. ఆమె వెంట జిల్లా అధ్యక్షుడు నిషేధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకుడు చెక్క నరసయ్య, మండల ఉపాధ్యక్షుడు గజనాల రవీందర్, నాయకులు రాకేష్, శ్రీకాంత్, నాగరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న ఇంటర్ వార్షిక పరీక్షలు

మహాదేవపూర్, మార్చి 7, ప్రభాతవార్త,



మహాదేవపూర్ మండలకేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మూడో రోజు ఇంగ్లిష్ పరీక్షకు జనరల్ విద్యార్థిని, విద్యార్థులు 116, ఒకేషనల్ 39 విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు. కాగా 6 విద్యార్థిని, విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్ చంద్ర పలకల ప్రసాద్, డిపార్ట్మెంటల్ అధికారి బుర్ర రాజాబాబు తెలియజేశారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

చిట్యాల, మార్చి 7 ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన బుర్ర కనకయ్య ( 80) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కనకయ్య మృతదేహానికి నివాళులు అర్పించి , సంతాపం ప్రకటించారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతి, మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, జిల్లా కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, యూత్ మండల అధ్యక్షుడు అల్లకుండా కుమార్, నాయకులు పర్లపల్లి కుమార్, ఆరపల్లి మల్లయ్య, చిలుముల రాజమోళి, ఆకుల ఆది రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి రూ 50 లక్షల నిధులు మంజూరు..!?

చిట్యాల, మార్చి 7 ప్రభాతవార్త ;

మండల కేంద్రం నుండి చలి వాగు వరకు గల రోడ్డు నిర్మాణానికి రూ 50 లక్షల నిధులను మంజూరు చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రానికి చెందిన బుర్ర కనకయ్య మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మండల కేంద్రం నుండి చలివాగు వరకు సి సి రోడ్డు మంజూరు చేయాలని, అంత్యక్రియల సందర్భంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తొలుత రూ 50 లక్షల నిధులను మంజూరి చేస్తానని హామీ ఇచ్చారు . ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆమెతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**-వరి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు**



మహబూబాబాద్ బ్యూరో,మార్చి7,ప్రభాతవార్త: వరి పంటలో సుడిదోమ ఆశిస్తున్నందున రైతులు తగు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి నారెడ్డి తిరుపతిరెడ్డిలు అన్నారు. శుక్రవారం మండలంలోని జంగిలిగొండ, వి.ఎస్ లక్ష్మిపురం, పర్వతగిరి గ్రామాల్లో యాసంగి 2024-25లో వేసిన వరి, మొక్కజొన్న, మిర్చి పంటలను క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు రైతులకు అవగాహన కల్పిస్తూ మహబూబాబాద్ డివిజన్‌లో వరి దుబ్బచేసే దశ నుండి ఈనె దశలో ఉందని ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల్లో వరిపైరును సూడిదోమ ఆశిస్తుందని గమనించామని సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

**దోమ నష్టపరిచే విధానం:** పిల్ల, పెద్దదోమలు నీటి పైభాగంలో దుబ్బల మొదళ్ల దగ్గర ఉండి రసం పీల్చడం వలన పైరు లేత పసుపు వర్ణానికి మారుతుంది. ఉద్భృతి ఎక్కువగా ఉన్నప్పుడు పొలంలో నీటిని గమనిస్తే తెట్టులాగా తెలియాడుతూ కనబడుతుందన్నారు. పైరు సుడులు సుడులుగా వలయాకారంలో ఎండిపోతూ ఉంటుందన్ని దీన్నే హాపర్ బర్న్ అంటారు. ఉద్భృతి ఎక్కువైతే పొలం ఎండిపోయి పడిపోవడం, తాలు గింజలు ఏర్పడడం జరుగుతుందన్నారు.

**దోమ ఉద్భృతికి అనుకూలమైన పరిస్థితులు:** పొలంలో నీరు ఎక్కువగా నిల్వ ఉన్నప్పుడు దోమ ఆశించే అవకాశం ఉందని, పగటి ఉష్ణోగ్రతలు, 25-30, రాత్రి ఉష్ణోగ్రతలు 21-20మధ్య ఉన్నప్పుడు, నత్రజని అధిక మోతాదులో ఉన్నప్పుడు, పైరు తొలిదశలో ఆకులను ఆశించే పురుగుల నివారణకు క్లోరిపైరిఫాస్, ప్రొపెనోఫాస్, లామ్డా సైహలోథ్రిన్, బీటా సైప్యూథ్రిన్ వంటి సింతటిక్ పైరెత్రాయిడ్ మందులు వాడినప్పుడు ఈ పురుగు ఉద్భృతి ఎక్కువవుతందన్నారు. పైరు తొలి దశలో ఉద్భృతికి దోడహపడే మందులను వాడకుండా పిలకదశలో దుబ్బకు 10-15, అంకురం నుండి ఈనిక దశల్లో దుబ్బకు 20-25దోమలు గమనించిన వెంటనే సస్యరక్షణ చేపట్టాలన్నారు.

**సస్యరక్షణ చర్యలు:** తొలి దశలో ఎసిఫెట్ 75యస్ పి 1.5గ్రా. లీటరకు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఉద్భృతి ఎక్కువగా ఉంటే డైనోఫ్యూరాన్ 20యస్.జి 0.4గ్రా॥, బ్యూప్రొపెజిన్ 1.6మి.లీ, పైమెట్రోజైన్ 50డబ్ల్యూజి, 0.60గ్రా, ట్రైఫ్లూమెజో పైరిమ్ 0.485మి.లీ/ఇమిడాక్లోప్రిడ్ 40శాతం+ఎథిప్రొల్ 40శాతం డబ్ల్యూజి 0.25 గ్రా,లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. పురుగుమందులు పిచికారి చేసే ముందు పొలంలో నీటిని తగ్గించి పాయలు తీసి మొక్కల మొదళ్లపై పడేట్లు పిచికారి చేస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈ క్షేత్ర సందర్శనలో ఎఈవో షహానాబేగం, రైతులు నల్లమాస సుధాకర్, రవి, కిషన్, బుజ్జి, గణేష్‌లు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి7,ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ఆద్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజిడి ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ జిల్లా కోఆర్డినేటర్ జలగం కవితకు ఉత్తమ అవార్డును జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పొ, వీరబ్రహ్మాచారిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాదించాలని అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూవో ధనమ్మ, డియంహెచ్‌వో మురళిధర్, ఎడివో విజయనిర్మల, డిడబ్ల్యూసి చైర్‌పర్సన్ నాగవాణి, డిఆర్‌డిఏ జయశ్రీ, షీ టీం ఎస్సై సునంద, సిడిపివోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు సైబర్‌క్రైమ్ పట్ల అవగాహన కల్పించాలి

**-డిఎస్పి తిరుపతిరావు**

మహబూబాబాద్ బ్యూరో,మార్చి7,ప్రభాతవార్త:




బ్యాంకర్లు తమ ఖాతాదారులకు సైబర్‌క్రైమ్‌ల పట్ల అవగాహన కల్పించాలని మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు సూచించారు. శుక్రవారం టౌన్ పోలీస్ స్టేషన్‌లో బ్యాంకర్లతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాదారుల పాస్‌వడ్స్, ఓటిపిలు ఎవరికి ఇవ్వకుండా ఖాతాదారులు జాగ్రత్తపడేలా చూడాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్తరక నేరాలకు పాల్పడుతున్నారని బ్యాంక్ మేనేజర్, సిబ్బంది తమ ఖాతాదారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. సైబర్ నేరగాళ్లు లోన్ సంస్థల పేరుతో లోన్స్ ఇస్తామని చెప్పి మోసాలు చ ఏస్తున్నారని అవి రావాలంటే ప్రొసెసింగ్ ఫీజు, జిఎస్టి కింద ఇతర చార్జీల కింద కొంత డబ్బులు పంపాలని చెప్పి డబ్బులు కాజేస్తారన్నారు. ప్రభుత్వ పథకాల పేరుతో కాల్స్ చేసి మాయమాటలు చెప్పి డబ్బులు కాజేస్తున్నారన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు లోన్ ఇస్తామని చెబితే నమ్మవద్దని సూచించారు. సోషల్‌మీడియా యాప్‌ల ద్వారా వచ్చే లింక్‌లను ఓపెన్ చేయవద్దన్నారు. ఆన్‌లైన్‌లో తక్కువ ధరకు వస్తున్నాయని వస్తువులను కొనుగోలు చేయవద్దని సూచించారు. ఈ సమావేశంలో టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్, రూరల్ సిఐ సర్వయ్య, బయ్యారం సిఐ రవి, డోర్నకల్ సిఐ రాజేష్, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

మరిపెడ,మార్చి7,ప్రభాతవార్త:

చికిత్స పొందుతూ యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని లక్ష్మతండాలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన ఆనోత్ నరేష్(24)కొద్దిరోజుల క్రితం బైక్‌యాక్సిడెంట్ కాగా నడుముకు బలమైన గాయం కావడంతో మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో నాకు ప్రభుత్వ ఉద్యోగం రాదని మనస్థాపం చెంది పురుగుల మందు త్రాగి చికిత్స పొందుతూ మరణించాడు. మృతుని తండ్రి చిగయ్య పిర్యాదు మేరకు ఎస్సై సతీష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## క్షయవ్యాది నిర్మూలించడానికి ప్రజలు సహకరించాలి

**-డాక్టర్ రవి**

మరిపెడ,మార్చి7,ప్రభాతవార్త:



క్షయవ్యాదిని శాశ్వతంగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యం అని, ప్రజలందరు సహకరించినప్పుడే ఇది సాద్యమవుతుందని మరిపెడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ గుగులోతు రవి అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం ఉన్న వారి నుండి క్షయ వ్యాది నిర్ధారణకై శాంపిల్స్ తీసుకున్నామన్నారు. ఈ శాంపిల్స్‌ను జిల్లా కేంద్రానికి పంపి టిబి నిర్ధారణ అయిన వారికి 6నెలల ఉచిత చికిత్సతో పాటు ప్రతి నెల రూ.500 ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి నెల 42మందికి టిబి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. మండలంలో టిబిని అంతం చేయడానికి త్వరలో బిసిజి వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ సుదర్శన్, ల్యాబ్ టెక్నీషియన్ అనిత, రవికుమార్, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, ఫిరోజ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామిలను అమలుచేయాలి

బయ్యారం,మార్చి7,ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ శుక్రవారం ఎంపిడివో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12769కార్మికులు వివిధ పారిశుద్ధ్య పనులు నిర్మిస్తున్నారని ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్‌చానెల్ ఏర్పాటు చేసి కార్మికులకు జీతాలు చెల్లిస్తామబని ప్రభుత్వం హామి ఇచ్చిందని వారు గుర్తుచేశారు. రెండు నెలలు గడిచినా జితాలు చెల్లించడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మారం శ్రీనివాస్‌రెడ్డి, ఏకారంబరం, లతీఫ్, అశోక్, ఆదిశేషులు, రాము, వర్ష, అశోక్, ఏకాంతం, విజయ్, హమీద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ క్రమబద్దీకరణ రాయితీపై అవగాహన కల్పించాలి

మహబూబాబాద్ బ్యూరో,మార్చి7,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎల్ఆర్ఎస్, అక్రమ లేఅవుట్‌ల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం కల్పిస్తున్న 25శాతం రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి బుద్దప్రకాష్ జ్యోతిలు అన్నారు. శుక్రవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా జిల్లాల కలెక్టర్‌లతో మాట్లాడుతూ 2020లో రూ.వెయ్యితో ఎల్ఆర్ఎస్ ధరకాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరు ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. దీనికై ప్రభుత్వం ఇచ్చే 25శాతం సబ్సిడిపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. లబ్ధిదారులు, డాక్యుమెంట్ రైటర్లు, సంబందిత అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ, డిపిఓ హరిప్రసాద్, టిడిసిపిఓ సాయిరాం, మున్సిపల్ కమీషనర్లు రవీందర్, శాంతికుమార్, నరేష్‌రెడ్డి, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరభద్రస్వామి పవళింపుసేవ

కురవి,మార్చి7,ప్రభాతవార్త:



మండలంలో భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో గురువారం రాత్రి స్వామివారి పుష్పాలంకరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి, అమ్మవారి ఉత్సవమూర్తులను వేదికపై వేంచేసి గణపతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులను ఉయ్యాల మండపంలో ఉంచి పుష్పాలకంరణను నిర్వహించారు. ఈ వేడుకకు హాజరైన భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఆలయ ఈవో సత్యనారాయణ, అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, రమేష్, విగ్నేష్, శ్రీనివాసులు, విజయ్, అబిలాష్, పుణ్యమూర్తి, తేజశర్మ, ఆలయ స్బింది రవి, జగన్, జితేందర్, సమ్మయ్య, భక్తులు పాల్గొన్నారు.

# అద్దె గదుల్లో ప్రభుత్వ కార్యాలయాలు

### ఏళ్లుగా ఇదే దుస్థితి

చిన్నగూడూరు,మార్చి7,(ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2016లో నూతన మండలాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా మహబూబాబాద్ జిల్లాలోని చిన్నగూడూరు గ్రామాన్ని దాశరథి కవుల జ్ఞాపకార్థం మండలంగా ఏర్పాటు చేశారు కాని శాశ్వత భవనాలు ఏర్పాటు చేయడం మరిచారు. చిన్నగూడూరు మండలకేంద్రంగా ఏర్పడి 8ఏళ్ల గడిచినా ప్రజా అవసరాలు తీర్చే ప్రభుత్వ అధికారులు పనిచేసే ప్రభుత్వ కార్యాలయాలు అద్దె గదుల్లో అధ్వన్న పరిస్థితుల్లో వేలాది రూపాయాలు అద్దె చెల్లిస్తూ కొనసాగుతున్నాయి.

**ఏళ్లుగా అదే దుస్థితి:** అద్దె భవనాల్లో సరైన వసతులు లేకపోవడంతో కార్యాలయ సిబ్బంది, పనుల కోసం వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 31మార్చి2021లో చిన్నగూడూరు గ్రామానికి చెందిన మద్దెల వీరస్వామి(లేట్)-యాదమ్మ దంపతులు పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం కోసం తమ స్థలాన్ని అప్పగించగా రెవెన్యూ అధికారులు స్థల సేకరణ పూర్తి చేసి మూడేళ్ల దాటినప్పటికీ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు కాకపోవడంతో అద్దె భవనంలోనే కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. చిన్నగూడూరు గ్రామంలో ఎస్సీ హాస్టల్‌కు శాశ్వత భవనం ఉంది కాని చిన్నగూడూరు మండలం ఏర్పాటు అయిన తర్వాత రెవెన్యూ కార్యాలయాన్ని ఈ ఎస్సీ భవనంలో కొనసాగిస్తున్నారు. కొద్దిరోజులు ఎస్సీ హాస్టల్ విద్యార్థులను అద్దె భవనంలో ఉంచి ఇటీవల శాశ్వత భవనంలోకి పిల్లలను మార్చారు. చిన్నగూడూరు గ్రామంలో ఎస్టీ హాస్టల్ కోసం భవనం నిర్మించగా ఆ భవనంలో కస్తూర్బా గాంధీ పాఠశాలకు కేటాయించారు. ఆ ఎస్టీ హాస్టల్లోని 150మంది విద్యార్థులు అద్దె ఇంట్లో అరకొర వసతులతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. చిన్నగూడూరు మండల కేంద్రంలో మండలకేంద్రంలో వ్యవసాయ కార్యాలయం ఇంతకుముందు ఎస్సీ హాస్టల్‌లో ఉండేది సరైన వసతులు లేక వ్యవసాయ కార్యాలయాన్ని ఉగ్గంపల్లి గ్రామంలోని రైతువేదికలోకి మార్చి కార్యాలయ పనులు, రైతు సమావేశాలు కొనసాగిస్తుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. మండలంలోని పోస్టాఫీస్, మన్నెగూడెం అంగన్వాడి సెంటర్లు, వెలుగు కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి.

కస్తూర్బా పాఠశాల రూ.3కోట్ల వ్యయంతో నిర్మించినప్పటికీ కోర్టు వివాదంతో విద్యార్థులకు అందని ద్రాక్షలాగా మారింది. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఐక్యతను విచ్ఛిన్నం చేస్తే ఖబడ్దార్

నెల్లికుదురు,(ప్రభాతవార్త మార్చి07...

పద్మశాలీల ఐక్యతను విఛిన్నం చేస్తే ఊరుకునేది లేదని రాష్ట్ర పద్మశాలీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న అన్నారు.శుక్రవారం నెల్లికుదురు మండల కేంద్రంలోని అమూల్య వేడుకల మందిరంలో జిల్లా పద్మశాలీ సంఘం అత్యవసర సమావేశం ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి వేముల వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ మధ్య కాలంలో పద్మశాలీయుల్లో ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి పద్మశాలి కులంలోనే కొన్ని శక్తులు కుయుక్తులు పన్నుతున్నాయని అన్నారు.రాష్ట్ర,జిల్లా సంఘం మాదే అని ఈనెల 9న పద్మశాలి 8వ మహాసభ అని పద్మశాలీలను అయోమయానికి గురిచేస్తూ కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఈ సభకు టిఆర్ఎస్ కు ఎలాంటి సంబంధం లేదన్నారు.కులాల మధ్య చిచ్చు పెట్టే ఇలాంటి వారిని మండలాలకు రానివ్వద్దని,ఎదుర్కోవాలని సూచించారు.ఎవరో నలుగురు వ్యక్తులు మాకు మేమే అధ్యక్షులమని ప్రకటించుకుని ఒకే కులంలో రెండు సంఘాలు పెట్టి విచ్ఛిన్న కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.మొదట మీ పక్షాన ఎంత మంది ఉన్నారో తేల్చి మండలాల్లో ప్రజాస్వామ్య బద్ధంగా కమిటీలు వేసుకుని గెలిచిన తర్వాతే జిల్లాలో తిరగాలని హితవు పలికారు.విభజించి పాలించ వద్దని,పెత్తనం,పదవుల కొరకు ఇలాంటివి చేయవద్దని ఒకే సంఘంలో ఉండి పద్మశాలీల హక్కులు,అభ్యున్నతి కొరకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల రామకృష్ణ,కోశాధికారి పెండెం రమేష్,రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు,శ్రీరాములు,యాదగిరి,మహిళా అధ్యక్ష కార్యదర్శులు, మరిపెడ మండలం తానం చెర్ల గ్రామ మాజీ సర్పంచ్ దిగిజెర్ల శ్వేత, ఇనుగుర్తి మండల మహిళా అధ్యక్షురాలు హైమావతి,వివిధ మండలాల అధ్యక్ష,కార్యదర్శులు,అనుబంధ సంఘాలు పాల్గొన్నారు.

## మహిళా సదస్సును విజయవంతం చేయండి

ప్రభాతవార్త నర్సింహులపేట



అంతర్జాతీయ మహిళా శ్రామిక పోరాట దినం సందర్భంగా నేడు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహిళా సదస్సు ను విజయవంతం చేయాలని టి పి టి ఎఫ్ మండల శాఖ అధ్యక్షులు వై క్రాంతి కుమార్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల కేజీబీ పాఠశాలలో మహిళా సదస్సు కరపత్రాలను ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళా పోరాట దినాన్ని పురస్కరించుకొని టీపీటిఎఫ్ ఒక సామాజిక బాధ్యత తీసుకొని నిర్వహించే సదస్సు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు శ్రీనివాస్ వేణుగోపాల్ కోట శేఖర్ స్పెషల్ ఆఫీసర్ స్వప్న కవిత రాణి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలి

### ఎస్సై చిర్రా రమేష్ బాబు

ప్రభాతవార్త నెల్లికుదురు :



ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై రమేష్ బాబు, ప్రిన్సిపాల్ ఆరిగకూటి శ్రీనివాసరెడ్డి హాజరై మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా పురుషులతో పోటీ పడుతూ అన్నిరంగాలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళలు ఆత్మగౌరవంతో హక్కుల కోసం పోరాడుతూ ముందుకు సాగాలని అన్నారు. మహిళలను అందరూ గౌరవించాలని, మహిళా అభివృద్ధితోనే కుటుంబాలు బాగుపడుతాయని చెప్పారు. మహిళలు ఆత్మరక్షణ కోసం నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. సమస్య ఎదురైనప్పుడు మహిళలందరూ ఆత్మస్థైర్యంతో, ఐక్యమత్యంతో పరిష్కరించుకోవాలని కోరారు. లింగ వివక్షత నిర్మూలన కోసం, మహిళా సాధికారత కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిబాపూలే, సావిత్రిబా పూలే లు ఎనలేని కృషి చేశారని తెలిపారు. నేటి మహిళలు సావిత్రిబాపూలేను, మదర్ థెరిసాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. అనంతరం పరీక్ష విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు ఎల్.సవిత, ఆశా వర్కర్ బి. విమల లను శాలువులతో ఘనంగా సత్కరించి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## శ్రమదానంతో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతులు

నరసింహులపేట ప్రభాతవార్త

మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక చౌరస్తాలో రోడ్డు గుంతల పడడంతో ఆటో యూనియన్ సభ్యులందరూ ఏకమై శ్రమదానంతో గుంటలు పడ్డ రోడ్డు మరమ్మతులు చేసి రిపేరు చేయడంతో గ్రామ ప్రజలు ఆటో యూనియన్ సభ్యులను అభినందించారు న ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు బత్తుల రమేష్ బొమ్మగాని సురేష్ ఏర్పుల యాకయ్య కే దిలీప్ ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మహిళలకు ఘన సన్మానం

మరిపెడ,మార్చి7,(ప్రభాతవార్త):



మరిపెడ మున్సిపాలిటీలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు లేనిదే మనుగడ లేదని, ఒక బాలిక చదువుకుంటే ఒక కుటుంబం చదువుకున్నట్లే అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అప్పుడే సమాజం అభివృద్ధి పథంలో సాగుతుందన్నారు. ఈ సన్మానంలో స్వప్న, శౌరి, జహేదాబేగం, అనిత, రాజకుమారి, సుధ, మంజుశ్రీ, భువనేశ్వరి, మంగమ్మ, లక్ష్మమ్మలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బయగాని రామ్మోహన్, జనార్ధనాచారి, దేవుల, శ్రీశైలం, ప్రకాష్, రమేష్‌రెడ్డి, లెనిన్, ప్రసాద్‌రావు, సారయ్య, సురేష్, బాబురావు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం మండల విద్యాధికారి అనితాదేవిని ఘనంగా సన్మానించారు.

## ప్రగతి పబ్లిక్‌స్కూల్‌లో స్వయం పాలన దినోత్సవం

నెల్లికుదురు,మార్చి 7, (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని ప్రగతి పబ్లిక్‌స్కూల్‌లో శుక్రవారం స్వయం పాలన దినోత్సవంను నిర్వహించుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ గొట్టిముక్కుల ఆదిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమతోటి విద్యార్థిని,విద్యార్థులకు పాఠాలను భోధించడంతోపాటు పలువురు విద్యార్థులు డిఈఓగా, ఎంఈఓగా, ఎచ్ఎంగా విధులను నిర్వర్తించి ఆకట్టుకున్నారన్నారు.కాగ డిఈఓగా ఐ యశ్వంత్,ఎంఈఓగా దాసరి సువార్త,ఎచ్ఎంగా జి ఐషులు వ్యవహరించారు. పాఠశాల ఎచ్ఎం గొట్టిముక్కుల వనిత,అధ్యాపకురాల్లు అనిత,ఉష,వజీద షాహిన,స్వాతి,శ్వేత,స్నేహ తదితరులు పాల్గొన్నారు.

**వావిలాల ఎంపియుపిఎస్‌లో...:** మండలంలోని ఎంపియుపిఎస్‌లో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నట్లు పాఠశాల ఎచ్ఎం కరుణాకర్ తెలిపారు.పాఠశాల నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవంలో పాఠశాల ఎచ్ఎంగా రాచకొండ రక్షితతోపాటు ఉపాధ్యాయులుగా అభిషేక్, సోని, చందులాల్, వర్షిత్, శివకుమార్, బాలాజీ,చరణ్,మౌనిక,అభిరామ్,వరుణ్‌తేజ్,గణేష్,సాయి గణేష్,కృష్ణ వ్యవహరించారు. పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, కుమ్మలీవరా, నవీన్,సంతోష్,రజినీ,ప్రవీణ్‌కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా ప్రభుత్వ లక్ష్యం : విద్యుత్ ఏఈ

నెల్లికుదురు,మార్చి 7, (ప్రభాతవార్త)



ప్రస్తుత వేసవిలో గృహ విద్యుత్ వినియోగదారులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా,నిరంతర విద్యుత్ అందించేందుకుగాను అవరమున్న మేరకు నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు నెల్లికుదురు సబ్‌స్టేషన్ విద్యుత్ ఏఈ సిందు తెలిపారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ....సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ వినియోగదారుల విద్యుత్ అవసర తీవ్రతను వేసవికి ముందే సర్వే ద్వార గుర్తించిన క్రమంలో అవసరమున్న గ్రామాల్లో అధికలోడ్ వలన విద్యుత్ సమస్యలు రాకుండా ముందస్తు తీసుకునే చర్యల్లో భాగంగా మండల కేంద్రంలోని పాత బ్యాంక్ ఏరియాలో 15కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి అదే స్థానంలో 25కెవి అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించామన్నారు.త్వరలో ఎస్సీ కాలనీలో అదనపు ట్రాన్స్ ఫార్మర్‌ను బిగించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది లైన్ ఇన్స్‌పెక్టర్ వీరసోములు,లైన్‌మెన్ మంగిలాల్,ఎఎల్ఎం ప్రవీణ్,అన్‌మెన్ వర్కర్ మద్ది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వేతనాల చెల్లింపు హామీని అమలు చేయాలి

గూడూరు, మార్చి 7, ప్రభాతవార్త

ప్రతినెల ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించినట్లుగానే గ్రామపంచాయతీల సిబ్బందికి కూడా వేతనాలు చెల్లిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని గ్రామపంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్



యూనియన్ గూడూరు మండలశాఖ డిమాండ్ చేసింది. ఈమేరకు శుక్రవారం గూడూరు ఎంపిడిఓ వీరస్వామికి యూనియన్ ప్రతినిధులు వినతిపత్రం అందజేసారు. ప్రతి నెల గ్రీన్‌ఛానల్ ద్వారా చెల్లించే విధానాన్ని జనవరి మాసం నుండే అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ట్రెజరీలా ద్వారా పెండింగ్‌లో ఉన్న సిబ్బంది వేతనాల చెక్కులు కూడా క్లియర్ చేయాలని, బకాయి వేతనాలు విడదల చేయాలని, పంచాయతీల బ్యాంక్ ఖాతాలపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని, వేసవి ప్రారంభమై ఎండల తీవ్రత పెరుగుతున్న క్రమంలో కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఒక్కపూట పని విధానం అమలు చేయాలని సంఘ ప్రతినిధులు తమ వినతిపత్రంలో విజ్ఞప్తి చేసారు. తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణలను సంఘ ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు ఎండి నయీముద్దీన్, బత్తుల వెంకటయ్య, వివిధ పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గూడూరు, మార్చి 7, ప్రభాతవార్త

మండలంలోని గూడూరు, తీగలవేణి విద్యుత్ సబ్‌స్టేషన్లలో మెయింటెనెన్స్ పనులు చేపడుతున్నందున ఆరోజు కొన్ని గంటల పాటు ఈ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయమేర్పడుతుందని సంబంధిత సెక్షన్ ఎఇలు తెలిపారు. గూడూరు సబ్‌స్టేషన్‌లో నిర్వహణ పనుల కారణంగా దీని పరిధిలోని గ్రామాల్లో ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, తీగలవేణి సబ్‌స్టేషన్‌లో నిర్వహించే పనుల వల్ల దీని పరిధిలోని గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు దీనిని గమనించి సహకరించాలని వారు కోరారు.

# ఉరి వేసుకొని ఆత్మహత్య

గూడూరు, మార్చి 7, ప్రభాతవార్త

మండలంలోని మట్టెవాడ గ్రామానికి చెందిన పూనెం వీరస్వామి (45) శుక్రవారం తమ ఇంటిముందు ఉన్న చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. తాగుడుకు బానిసై అనారోగ్యం బారిన పడిన వీరస్వామి జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకోగా వెంటనే అతనిని మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించారని, అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య సాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# ప్యాడ్స్ బహుకరించిన ఆర్ఎంపి వైద్యుడు

గూడూరు, మార్చి 7, ప్రభాతవార్త

తన వివాహ వార్షికోత్సవ దినం సందర్భంగా ఓ ఆర్ఎంపి వైద్యుడు తాను బాల్యంలో విద్యనభ్యసించిన పాఠశాల విద్యార్థులకు పరీక్షా సామాగ్రి బహుకరించి తన అభిమానాన్ని చాటుకున్నాడు. గూడూరులో తన క్లినిక్ ద్వారా వైద్య సేవలందిస్తున్న మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు బట్టు సారయ్య శుక్రవారం వివాహ రజితోత్సవ వేడుక జరుపుకున్నాడు. ఈ సందర్భంగా తన చిన్నతనంలో విద్యనభ్యసించిన బొల్లెపెల్లి యుపిఎస్‌కు వెళ్లి అందులో చదువుకుంటున్న విద్యార్థులు 50 మందికి పరీక్షా ప్యాడ్స్, పెన్నులు, కంపాస్‌బాక్స్‌లు, స్కేల్స్, పెన్సిళ్లు, నోట్ బుక్స్ సుమారు రూ.6వేల విలువ గలవి పంపిణి చేసాడు. దీనికి స్పందనగా పాఠశాల ఉపాధ్యాయులు సారయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మీఓ రవికుమార్, హెచ్ఎం ఆనంద్, కాంప్లెక్స్ హెచ్ఎం ఫరూక్, ఎపిసి చైర్మన్ రేణుకలతో పాటు ఆ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తల్లులకు పిల్లల పాదపూజ

గూడూరు, మార్చి 7, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పిల్లలు తమ తల్లులకు పాదపూజ చేసి వారి దీవెనలు అందుకున్న సంఘటన మండలంలోని



గుండెంగ యుపిఎస్‌లో శుక్రవారం జరిగింది. ఈ అపురూప దృశ్యం అందరిని ఆకట్టుకుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో ఆ పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సూచన మేరకు విద్యార్థులు తమ తల్లులను పాఠశాలకు ఆహ్వానించారు. వారికి సామూహికంగా పాదపూజలు చేసి వారి దీవెనలు పొందారు. అదే విధంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులను కూడా ఈ సందర్భంగా సన్మానించి గౌరవించారు. అదేరోజు పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని కూడా నిర్వహించారు. ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ వేడుకల్లో హెచ్ఎంలు రాజు, రవిచంద్ర, అమ్మ ఆదర్శపాఠశాల చైర్మన్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మహిళాదినోత్సవ వేడుకలు

గూడూరు, మార్చి 7, ప్రభాతవార్త

ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోజు సెలవు కారణంగా శుక్రవారమే మండలంలోని పలు పాఠశాలల్లో



ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఈమేరకు ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో, ఆయా పాఠశాలల హెచ్ఎంల ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని కొల్లాపురం పాఠశాలలో టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మహిళా ఉపాధ్యాయులను శాలు వాలతో సత్కరించారు. పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో నిర్వహిస్తున్న గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో, బేతంచెర్ల జిపిఎస్‌లో ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్కడి మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో కూడా మహిళా ఉపాధ్యాయులను సన్మానించి మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.

# మహిళా సదస్సుకు తరలిరావాలి

కేసముద్రం, మార్చి 7, ప్రభాతవార్త

ఈనెల 8న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహిళా దినోత్సవ సదస్సుకు జిల్లాలోని




ఉపాధ్యాయులందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి వెంకట్రామనర్సయ్య విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శుక్రవారం విలేజ్ కేసముద్రం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా సంఘ కార్యాలయంలో ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 'దశాబ్దాల పోరాటాలు-మహిళాభ్యుదయ పరిణామాలు' అనే అంశంపై వక్తల ప్రసంగాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు వీసం నర్సయ్య, ఉపాధ్యాయులు సుధాకర్, రమేష్, శ్రీనివాస్, అప్పాల నాగరాజు, శిరీష, రోజారాణి, పద్మ, నాగమణి పాల్గొన్నారు.

# కల్వల పాఠశాలలో మహిళా దినోత్సవం

కేసముద్రం, మార్చి 7, ప్రభాతవార్త

మండలంలోని కల్వల ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి హెచ్ఎం ఆర్ ఏకాంబరం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులు, మహిళా స్వీపర్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిసత్యనారాయణ, టి సదానందం, వి నాగేందర్, ఆర్ భిక్షపతి, ఏకాంబరం, రాజేంద్రాచారి, బాలాసారెడ్డి, శ్రీనివాస్, పిడి శంకర్, రాము, జుబేర్‌అలి, నాగరాజు, లింగయ్య పాల్గొన్నారు.






# నర్సరిని సందర్శించిన ఎంపిడిఓ

పర్వతగిరి, మార్చి 7, ప్రభాతవార్త

మండలంలోని శ్రీనగర్, గొర్రుగుట్టతండ, సోమారం, పర్వతగిరి, కల్లెడ గ్రామపంచాయతీ నర్సరీలను ఎంపిడిఓ శంకర్‌నాయక్ శుక్రవారం



సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మండలంలోని అన్ని నర్సరి హెడ్‌లకు నెట్ వేయాలని ప్రతి ఒక్క బాగ్‌లోను నారు లేదా విత్తనాలు ఉండాలని ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం 7గంటల లోపు సాయంత్రం 5 తర్వాత అన్ని బాగ్స్ తడిసేలా నీళ్లు పట్టాలని సూచించారు. అలాగే అన్ని గ్రామాల్లో కనీసం 60మంది కూలీలు పనిచేయాలని ఆదేశించారు. లేబర్ రిపోర్టు తక్కువ ఉన్న గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదరిశ్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరుల పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మాలోతు శంకర్‌నాయక్, ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శులు దయాకర్, రఘు, మాధవుడు, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# పాత కక్షలతో ఇంటికి వచ్చి దాడి

పర్వతగిరి, మార్చి 7, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గూడెల్లి పద్మ ఆమె ఇద్దరు కుమారులు గూడెల్లి రంజిత్, గూడెల్లి వెంకటేష్‌లపై ఇంట్లోకి చొరబడి దాడి చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన పద్మ, తోటి కోడళ్ళ అత్తగారైన ఉప్పలమ్మను బాగోగులు చూసుకొనుటకు మాట్లాడుతామని వచ్చి సంబంధం లేని వ్యక్తి గతంలో క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తితో పాటు మూకుమ్మడిగా దాడి చేశారు. మామునూరు గ్రామానికి చెందిన కానిస్టేబుల్‌తో పాటు కట్ల బిక్షపతి, కట్ల భూపాల్, మంద రవితేజలు ఇటుకపెల్లలతో ఇంటిపై దాడి చేస్తుండగా పద్మ, అతని కుమారులకు తాకి గాయాలయ్యాయని, గాయాలైన వారిపై పిడిగుద్దులతో రెచ్చిపోయారని కత్తితో చంపుతామని బెదిరించారని వారితో ప్రాణహాని ఉందని ఎప్పటికైనా చంపుతామని అన్నారని బాధితులు తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా చికిత్స నిమిత్తం ఎంజిఎం హాస్పిటల్‌కు తరలించినట్లు తెలిపారు.



## మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మార్చి 7, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :



జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం టీఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి గార్లు ముఖ్య అతిథిలు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్త్రీ పురుషులు ఇద్దరు బండి చక్రాల్లాంటి వారాని మహిళలు సెన్సిటివ్ కాదని రాణి రుద్రమల లో ఇంట్లో ,కార్యాలయ విధి నిర్వహణ లో నిబంద్దత గా ఉంటారని అన్నారు. మహిళలు అనగానే సానుభూతి,త్యాగాలకు ప్రతీక ఒకప్పటి మాట ప్రస్తుతం కొన్ని సమయాలలో కటినత్వాన్ని ప్రదర్శించక తప్పదని కలెక్టర్ అన్నారు. గృహిణి ఆరోగ్యంగా ఉంటే కుంటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. అమ్మాయిలను పెంచే విధానంలో తల్లిదండ్రులు సెన్సిటివ్ అలవాటు చేయడం వలన అమ్మాయిలు సెన్సిటివ్ గా మారుతున్నారు... అలా కాకుండా వారిని ధైర్యం, ఆత్మస్థైర్యం కలబోసి రాణి రుద్రమలా పెంచాలని అన్నారు. వరంగల్ టి ఎన్ జి ఓ అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనావయితీప్రకారం వరంగల్ జిల్లా టి ఎన్ జి ఓ ఆధ్వర్యములో నిర్వహిస్తున్న మహిళా దినోత్సవ వేడుకలకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేసినందుకు మహిళా ఉద్యోగ మణులందరికి కృతజ్ఞతలు తెలుపుతూ, జిల్లా లోని మహిళా ఉద్యోగినులు వృత్తి పరంగా ఏమైనా సమస్యలు ఉన్న టి ఎన్ జి ఓ సంఘము ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,తమ వంతు బాధ్యత గా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, అదేవిధంగా రాష్టంలో ఎక్కడా లేని విధంగా కేవలం వరంగల్ జిల్లా లోనే కలెక్టర్, అదనపు కలెక్టర్ లతో సహా దాదాపూ 90 శాతం మంది జిల్లా అధికారులు మహిళలే కావడం జిల్లా కు గర్వ కారణం ఉందని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, అసోసియేట్ అధ్యక్షులు హేమ నాయక్, సిటీ అధ్యక్షులు శంకషి రాజేష్, జిల్లా మహిళా నాయకులు రమాదేవి, తిరుమల, రజిత, సునీత నాయర్, ప్రియాంక, మేఘన, అన్నపూర్ణ, మానస, శ్వేత, కృష్ణవేణి, కవిత, జిల్లా ఉపాధక్షులు రాజు, వెలిశాల రాజు, దుర్గారావు, నీలిమ, భవాని, భాగ్య, జీనత్, ఉష, మంజుల, కవిత తది తర నాయకులు పాల్గొన్నారు.

## అడవులుకాలుతున్నాపట్టించుకోరా,,,?

### తునికాకుకోసం తగుల బెడు తున్న కాంట్రాక్టర్లు,

### నీళ్ల ఓర్రెవద్ద కాలుతున్న అడవులు,

తాడ్వాయిప్రభాతవార్త(07మార్చి)

మండలకేంద్రమైన తాడ్వాయికి సమీపంలో అడవులు కాలుతున్నాయి. బీరెల్లి రంగాపురం వెల్లె ప్రధానరోడ్డుకు నీళ్ల ఓవాగు ఏరియా అంతా అడవుల్లొల్ల మంటలు వ్యాపించాయి. రెండురోజులుగా ఈమంటలు మండుతునె ఉన్నాయి. రోడ్డువెంబడి వెల్లుతున్నా ఉద్యోగులు భైకులు, కార్లలో వెల్లుతున్న ప్రయణికులు చూసివెల్లుతున్నారు. కాని ఆమంటల్ని ఆర్పుదామని వాల్లకు అనిపించలేదు. పారెస్టు అధికారులు, సిబ్బంది ఉన్నారు కధాని మనకెందుకని వెల్లడం బాధాకరమైన విషయంఉంది. మంటల్లో ఆర్పేందుకు ధైర్యంరాకపోయిన కనీసం ఫారెస్టు అధికారులకు సమాచారమైన తెలపాలి పట్టించుకోక పోతె అడవితల్లి శాపనార్థాలు పెడుతుంది. విధులు నిర్వహించి స్వగ్రామానికి ప్రదానరోడ్డు వెంబటి వెల్లుతున్న ఇంటలీజెంట్స్ పోలీసు అధికారి ఈవిషయాన్ని పారెస్టు అధికారులకు తెలిపారు. సమాచారం తెల్సుకున్న సిబ్బంది వెంటనె ఏరియకు వెల్లి చెట్లరోట్టమండలతో మంటలను చల్లార్పినారు. ప్రాణపాయం అని తెలసి నప్పటికి సాహసించి ఆర్పినారు. తునికాకు పెరిగేందుకు కాంట్రక్టర్లు అడవులను తగుల బెట్టిస్తున్నట్లు తెలుస్తుంది. తునికాకు కోసం చేపట్టె పనుల్లొ ఎరగడి పెట్టడం మొదటిది. గంగారం వైపున గుట్టలపై మంటలు పెట్టారు. ఇవిరాత్రి సమయాలలొ మండు తున్నాయి. మండలకేంద్రంలొ గల అధికారులు ఈవిషయం తెలిస్తె సంఘటన స్థలానికి వెల్లినివారణ పనులు చేపట్టవచ్చును.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ బ్యూరో,మార్చి7,ప్రభాతవార్త: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, మహిళలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్త్రీ,శిశు, వయోవృద్దుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పొ, కె.వీరబ్రహ్మచారిలతో కలసి మాట్లాడుతూ మహిళలు విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో లింగ సమానత్వం, మహిళా సాధికారత సాదించాలన్నారు. మహిళల హక్కులను కాపాడడం సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రొత్సహించాలన్నారు. విద్యా, ఉపాధి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలన్నారు. ఒక మహిళ విద్యావంతురాలు అయితే ఆ కుటుంబంతో పాటు సమాజానికి ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. మహిళా శక్తి చాలా గొప్పదన్నారు. కృత్రిమ మేదస్సు, డిజిటల్ రంగాల్లో మరింత ప్రొత్సహం అవసరం అన్నారు. అనంతరం ఉత్తమ మహిళా ఉద్యోగినిలకు కలెక్టర్ బహుమతులు ప్రధానం చేశారు. డియంహెచ్‌వో డాక్టర్ మురళీధర్, సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ నాగవాణి, డిఎవో విజయనిర్మల, మెప్మా డిఎంసి విజయ, జిల్లా వెల్ఫేర్ అధికారిణి ధనమ్మ, షీటీం సబ్‌ఇన్‌స్పెక్టర్ సునంద, డిడబ్ల్యూసి మెంబర్ అశోక్, జయశ్రీ, లక్ష్మి, సిడిపివోలు శిరీష, నీలోఫర్, ఎల్లమ్మ, కమలాదేవి తదితరులు పాల్గొన్నారు.





# ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియ పూర్తి చేయు అంశంపై మున్సిపల్, పంచాయతీ అధికారులకు ఒక శిక్షణా కార్యక్రమం నిర్వహించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత ఇంటి స్థలాలు, లే అవుట్లు క్రమబద్ధీకరణకు జిల్లా వ్యాప్తంగా 8312 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తు దారునికి క్రమబద్ధీకరణ సమాచారం ఇవ్వాలని, సోమవారం మున్సిపాలిటీతో పాటు అన్ని మండలాల్లో దరఖాస్తుదారులతో సమావేశం నిర్వహించి క్రమబద్ధీకరణపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ అమలులో వేగం పెంచే కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరులోగా ఫీజు చెల్లింపులో 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. రాయితీ ఈ నెలాఖరు వరకు మాత్రమే వర్తిస్తుందని దరఖాస్తు దారులు ఈ వన్ టై రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మున్సిపల్, పంచాయతి కార్యాలయాల్లో దరఖాస్తుదారుల సౌకార్యార్థం హెల్ప్ డెస్క్, కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోజువారీగా దరఖాస్తులు క్రమబద్ధీ కరణను సమీక్షించనున్నట్లు తెలిపారు. దరఖాస్తులు అధికంగా ఉన్న మండలాల్లో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ అమలులో పలు వెసులుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం తగు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సవాళ్ల ను అధిగమిస్తేనే సాధికారత

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఆధునిక సమాజంలో మహిళలు సాధికారత సాధించాలంటే సవాళ్లను సమర్థవంతంగా అధిగమించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఈ నెల 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీసులకు, భరోసా, సఖి, సిబ్బందికి ఎస్పి సన్మానం చేశారు. ఈ సంధర్బంగా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ... మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు. దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, జిల్లా పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస మరియు వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్పి కిరణ్ ఖరే తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్, డిపిఓ ఏవో ఫర్హానా, భరోసా కోఆర్డినేటర్ మానస, సఖి కోఆర్డినేటర్ గాయత్రి, ఎస్సై శ్రీలత, జిల్లా పరిధిలోని వివిధ విభాగాల మహిళ కానిస్టేబుల్లు పాల్గొన్నారు.

